వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం – మనసేత్రం
Follow
పేజీలు 10
బుధవారం, డిసెంబరు 31, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## బంగ్లాదేశ్‌లో మరో హిందువు హత్య.. కాల్చి చంపిన తోటి ఉద్యోగి

బంగ్లాదేశ్‌లో భాలుకా ఉపజిల్లాలోని లాబిబ్ గ్రూప్‌కు చెందిన సుల్తానా స్వెటర్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో బజేంద్ర బిశ్వాస్ అక్కడ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వర్తిస్తుండగా, నిందితుడిగా గుర్తించిన 22 ఏళ్ల నోమన్ మియాన్ కూడా అదే యూనిట్‌లో భద్రతా విధుల్లో ఉన్నాడు. బంగ్లాదేశ్ హెూం మంత్రిత్వ శాఖ ఆధీనంలోని 'అన్సార్' విభాగంలో ఇద్దరూ పని చేస్తున్నారు. సంఘటన సమయంలో ఇద్దరూ మాట్లాడుకుంటుండగా, నోమన్ తన వద్ద ఉన్న ప్రభుత్వ తుపాకీని సరదాగా బజేంద్ర వైపు గురిపెట్టి అకస్మాత్తుగా కాల్చాడని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ఘటనలో బజేంద్ర అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.

# కాలుష్యరహిత హైదరాబాదే లక్ష్యం

**కోర్ అర్బన్ ప్రాంతానికి సమూల ప్రక్షాళన**

**ప్లాస్టిక్‌కు నో.. ఈవీలకు ఓకే**

**గుంతలు, చెత్త కనిపిస్తే బాధ్యత తప్పదు**

**గుడ్ నుంచి స్మార్ట్ పాలనకు మారాలి**

**క్షేత్రస్థాయిలోనే జోనల్ కమిషనర్లు**



హైదరాబాద్: రాజధాని హైదరాబాద్‌ను సంపూర్ణంగా కాలుష్యరహిత మహానగరంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్లాస్టిక్ వినియోగంపై నిషేధంతో పాటు డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. నగర రహదారులపై గుంతలు, చెత్త ఎక్కడా కనిపించకూడదని అధికారులకు తేల్చిచెప్పారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలోని ప్రాంతాలను పూర్తిగా ప్రక్షాళన చేసి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. క్యూర్ పరిధిని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్వ్యవస్థీకరించినట్లు తెలిపారు. పరిపాలనను పట్టాలెక్కించడమే ప్రభుత్వ ఉద్దేశమని, ఇందుకు అధికారులు మరింత బాధ్యతగా పనిచేయాలని సూచించారు. నగరంలో చెత్త నిర్వహణ అత్యంత సంక్లిష్టమైన సమస్యగా మారిందని సీఎం పేర్కొన్నారు. రోడ్లపై ఎక్కడా చెత్త కుప్పలు, గుంతలు ఉండకూడదని స్పష్టం చేశారు. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి కాపాడాలని, చెత్త డంపింగ్ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హైడ్రా, జీహెచ్‌ఎంసీ, వాటర్ వర్క్స్ విభాగాలు జనవరి నుంచి నాలాల్లో పూడికతీత పనులు ప్రారంభించాలని తెలిపారు. పెద్ద చెరువులను గుర్తించి పునరుద్ధరించి యాక్టివిటీ జోన్లుగా అభివృద్ధి చేయాలని

(మిగతా 2వ పేజీలో)

## గ్రూప్-2 రిజర్వేషన్లపై పిటిషన్లు కొట్టివేసిన ఏపీ హైకోర్టు... నియామకాలకు లైన్ క్లియర్

**ఏపీ గ్రూప్-2 ని అభ్యర్థులకు భారీ ఊరట..**

**గ్రూప్-2 రిజర్వేషన్లపై హైకోర్టు కీలక తీర్పు**

**రోస్టర్ పాయింట్లపై దాఖలైన అన్ని పిటిషన్లను తోసిపుచ్చిన ధర్మాసనం**

**లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులకు లభించిన భారీ ఊరట**



ఆంధ్రప్రదేశ్ గ్రూప్–2 అభ్యర్థులకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గ్రూప్–2 నియామకాల్లో రిజర్వేషన్ రోస్టర్ పాయింట్లను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లన్నింటినీ ఏపీ హైకోర్టు కొట్టివేసింది. మంగళవారం వెలువడిన ఈ తీర్పుతో గత కొంతకాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. ఈ నిర్ణయం లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపశమనం కలిగించింది. 2023లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) జారీ చేసిన గ్రూప్–2 నోటిఫికేషన్‌పై పలువురు అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రధానంగా మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికులు (ఎక్స్–సర్వీస్‌మెన్), క్రీడాకారులకు కేటాయించిన ప్రత్యేక రిజర్వేషన్ పాయింట్లు నిబంధనల ప్రకారం లేవని పిటిషనర్లు ఆరోపించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ రోస్టర్‌ను సరిచేసి, పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి కొత్తది జారీ చేయాలని కోరారు. దీనిపై సమగ్ర విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. పిటిషనర్ల వాదనలను తోసిపుచ్చుతూ తీర్పు వెలువరించింది. అన్ని పిటిషన్లను కొట్టివేయడంతో నియామక ప్రక్రియకు మార్గం సుగమమైంది. ఇప్పటికే గ్రూప్–2 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు పూర్తయిన నేపథ్యంలో, ఈ తీర్పు అభ్యర్థుల్లో కొత్త ఆశలు రేకెత్తించింది. రోస్టర్ పాయింట్ల వివాదంతో నియామకాలు ఎక్కడ ఆగిపోతాయోనని ఆందోళన చెందుతున్న అభ్యర్థులకు ఈ తీర్పు ఊరటనిచ్చింది. న్యాయపరమైన చిక్కులు తొలగిపోవడంతో ఏపీపీఎస్సీ తదుపరి నియామక ప్రక్రియను వేగవంతం చేసే అవకాశం ఉంది.

## సంక్రాంతి ముంగిట హైదరాబాద్-విజయవాడ హైవేపై ట్రాఫిక్ కష్టాలు ఉండకూడదు: మంత్రి కోమటిరెడ్డి



**హైవేపై సంక్రాంతి ట్రాఫిక్ నివారణకు ఉన్నతాధికారులతో మంత్రి కోమటిరెడ్డి సమీక్ష**

**జనవరి 8 నుంచి హైదరాబాద్-విజయవాడ మార్గంలో భారీ రద్దీ అంచనా**

**పండుగ వేళ హైవే లేన్‌లు మూసివేసే పనులు నిలిపివేయాలని ఆదేశం**

## బీఆర్ఎస్ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా హరీష్ రావు, సబిత, తలసాని





**శాసనమండలి ఉపనేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**

**మండలి విప్‌గా దేశపతి శ్రీనివాస్‌కు బాధ్యతలు**

**అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ కేసీఆర్ కీలక నిర్ణయం**

## తెలంగాణలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం..

**సి.ఐ వింగ్ సమాచారంతో 62 డ్రగ్స్ నెట్‌వర్క్‌లు ఛేదించిన పోలీసులు**


**తెలంగాణలో 62 డ్రగ్స్ ముఠాలను ఛేదించిన సి.ఐ వింగ్**

**ఏడాది మొత్తంలో 171 మంది నిందితుల అరెస్ట్**

**న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో హైదరాబాద్‌లో ప్రత్యేక డ్రైవ్**

**డీజే పార్టీలో డ్రగ్స్ తీసుకున్న 8 మందిని గుర్తించిన ఈగిల్ ఫోర్స్**





## గ్రూప్-1పై ఉత్కంఠకు బ్రేక్.. 22న హైకోర్టు తీర్పు

- గ్రూప్-1 మెయిన్స్ వివాదంపై వాదనలు పూర్తి
- సింగిల్ జడ్జి ఆదేశాలపై టీజీపీఎస్సీ అప్పీళ్లు
- రీ-వాల్యుయేషన్ లేదా రీ-ఎగ్జామ్‌పై తుది నిర్ణయం
- అవకతవకలపై ఆధారాలు లేవన్న ప్రభుత్వ వాదన
- ఫలితాల తర్వాతే పిటిషన్లు వేశారని అభ్యంతరం
- వచ్చే నెల 22న తీర్పు ప్రకటిస్తామన్న ధర్మాసనం



## సుప్రీంకోర్టులో గంటల తరబడి వాదనలకు ఫుల్‌స్టాప్

- న్యాయవాదుల వాదనలకు నిర్ణీత సమయం
- సీజేఐ సూర్యకాంత్ ఆదేశాలతో కొత్త ఎస్ఓపీ
- ముందస్తుగా టైం, రాతపూర్వక నోట్స్ తప్పనిసరి
- పెండింగ్ కేసులు తగ్గించడమే లక్ష్యం
- సత్వర న్యాయానికి సుప్రీంకోర్టు సంస్కరణ

# రాష్ట్రంలో 2.33% తగ్గిన నేరాలు

**తెలంగాణ నేర వార్షిక నివేదిక విడుదల**

**ఇతర రాష్ట్రాలకు భిన్నంగా సైబర్ నేరాల్లో కూడా తగ్గుదల**

**దొమ్మీలు, కొట్లాటలు 47 శాతం తగ్గుముఖం**

**రోడ్డు ప్రమాదాలు స్వల్పంగా పెరిగినా మరణాలు తగ్గాయి**

**డ్రగ్స్‌పై ఉక్కుపాదం.. కేసుల సంఖ్య పెరిగింది**



హైదరాబాద్, డిసెంబరు 30 : రాష్ట్రంలో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మొత్తం నేరాలు 2.33 శాతం తగ్గాయని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. శాంతిభద్రతల పరిస్థితి మెరుగ్గా ఉందని, పోలీసుల పటిష్ఠ చర్యల వల్ల నేరాల నియంత్రణ సాధ్యమైందన్నారు. మంగళవారం డీజీపీ కార్యాలయంలో సీనియర్ అధికారులతో కలిసి 2025 తెలంగాణ నేర వార్షిక నివేదికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా శివధర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఈ ఏడాది 2,28,695 క్రిమినల్ కేసులు నమోదవగా, గత ఏడాది ఈ సంఖ్య 2,34,158గా ఉందన్నారు. ఐపీసీ (బీఎన్ఎస్) కింద నమోదైన కేసులు కూడా 1.45 శాతం తగ్గాయని వివరించారు. గత ఐదేళ్లతో పోలిస్తే దొమ్మీలు, కొట్లాటలు 47 శాతం తగ్గడం పోలీసుల పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో అల్లర్లు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ఈ ఏడాది 5.68 శాతం స్వల్ప పెరుగుదల కనిపించినప్పటికీ, ప్రమాదాల్లో మరణాలు 8 శాతం తగ్గాయని చెప్పారు. అలాగే గాయపడిన వారి సంఖ్య 32 శాతం తగ్గిందని, ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు వేగంగా స్పందించడమే ఇందుకు కారణమన్నారు. రాష్ట్రంలో సైబర్ నేరాలు దేశవ్యాప్తంగా పెరుగుతున్నా, తెలంగాణలో మాత్రం 3 శాతం తగ్గుదల నమోదైందని వెల్లడించారు. సైబర్ నేరాల వల్ల జరిగే ఆర్థిక నష్టాన్ని కూడా 21 శాతం వరకు తగ్గించగలిగామని తెలిపారు. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపడంతో మత్తుమందుల కేసుల సంఖ్య పెరిగిందని డీజీపీ చెప్పారు. గత ఏడాది రూ.139 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకోగా, ఈ ఏడాది రూ.173 కోట్ల మత్తుమందులను సీజ్ చేశామని (మిగతా 2వ పేజీలో)



## గోదావరి జలాల తరలింపుపై ఏపీకి సీఎం రేవంత్ మద్దతు

**తెలంగాణ ప్రయోజనాలకు తూట్లు పొడుస్తున్న కాంగ్రెస్ సర్కార్**

**బనకచర్ల ప్రాజెక్టుపై అబద్ధాల పరంపర: హరీశ్‌రావు**

**నల్లమలసాగర్ నిర్మించినా రాష్ట్రానికి నష్టమే**

**ఏపీ జలదోపిడీకి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలి**

హైదరాబాద్, డిసెంబరు 30 : నాటి తెలంగాణ ఉద్యమ సమయంలో తుపాకులతో బెదిరించి ఉద్యమ ద్రోహిగా నిలిచిన రేవంత్‌రెడ్డి.. నేడు తెలంగాణకు నష్టం కలిగించేలా జలద్రోహానికి పాల్పడుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత టి.హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా గోదావరి జలాలను అక్రమంగా తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రయత్నిస్తుంటే, దాన్ని అడ్డుకోవాల్సిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దొడ్డిదారిన ఏపీకి మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఏపీ బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు కలిగే ముప్పును ముందుగానే పసిగట్టి రణభేరి మోగించింది బీఆర్ఎస్సేనని అన్నారు. అయితే ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి మొదటి నుంచీ అబద్ధాలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. అపెక్స్ కమిటీ సమావేశంలో బనకచర్ల అంశమే చర్చకు రాలేదని

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే

బుధవారం, డిసెంబరు 31, 2025

# తెలంగాణలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం

**సి.ఐ వింగ్ సమాచారంతో 62 డ్రగ్స్ నెట్‌వర్క్‌లు ఛేదించిన పోలీసులు**

**తెలంగాణలో 62 డ్రగ్స్ ముఠాలను ఛేదించిన సి.ఐ వింగ్**

**ఏడాది మొత్తంలో 171 మంది నిందితుల అరెస్ట్**

**న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో హైదరాబాద్‌లో ప్రత్యేక డ్రైవ్**

**డీజే పార్టీలో డ్రగ్స్ తీసుకున్న 8 మందిని గుర్తించిన ఈగిల్ ఫోర్స్**

**పబ్‌లు, క్లబ్‌లపై కొనసాగుతున్న ఆకస్మిక తనిఖీలు**



తెలంగాణలో మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఈ ఏడాది (2025) రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ (సి.ఐ) విభాగం అందించిన పక్కా సమాచారంతో జరిపిన ఆపరేషన్లలో 62 డ్రగ్స్ ముఠాలను ఛేదించి, 171 మంది నిందితులను అరెస్టు చేశారు. ఈ చర్యలతో డ్రగ్స్ రవాణా వ్యవస్థకు గట్టి దెబ్బ తగిలినట్లయింది. సి.ఐ విభాగం నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం ఆధారంగా, వివిధ ఏజెన్సీలతో కలిసి పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా ఈ దాడులు నిర్వహించారు. అరెస్టయిన వారిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నట్లు తెలిసింది. 2025 సంవత్సరం పొడవునా ఈ ఆపరేషన్లు కొనసాగినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు, నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని హైదరాబాద్‌లో పోలీసులు డ్రగ్స్‌పై ప్రత్యేక నిఘా పెట్టారు. హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్-న్యూ), ఈగిల్ ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు నగరంలోని పబ్‌లు, క్లబ్‌లు, బార్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందుకోసం 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇటీవల సైబరాబాద్ పోలీసులు, ఈగిల్ ఫోర్స్ సంయుక్తంగా ఒక డీజే పార్టీపై జరిపిన దాడిలో డ్రగ్స్ తీసుకున్న 8 మందిని గుర్తించారు. వీరంతా ఇప్పటికే పోలీసుల అనుమానితుల జాబితాలో ఉన్నవారేనని అధికారులు తెలిపారు. అలాగే, డిసెంబర్ 27, 28 తేదీల్లో హెచ్-న్యూ బృందాలు నిర్వహించిన తనిఖీల్లో 65 మందిని స్క్రీన్ చేయగా, ఒకరు గంజాయి తీసుకున్నట్లు పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన వారికి శిక్ష విధించడం కంటే, వారి తల్లిదండ్రులకు సమాచారమిచ్చి కౌన్సెలింగ్, పునరావాసం కల్పించడమే తమ లక్ష్యమని పోలీసులు వెల్లడించారు. న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరిగేలా ఈ ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# గ్రూప్-1పై ఉత్కంఠకు బ్రేక్.. 22న హైకోర్టు తీర్పు

**గ్రూప్-1 మెయిన్స్ వివాదంపై వాదనలు పూర్తి**

**సింగిల్ జడ్జి ఆదేశాలపై టీజీపీఎస్సీ అప్పీళ్లు**

**రీ-వాల్యుయేషన్ లేదా రీ-ఎగ్జామ్‌పై తుది నిర్ణయం**

**అవకతవకలపై ఆధారాలు లేవన్న ప్రభుత్వ వాదన**

**ఫలితాల తర్వాతే పిటిషన్లు వేశారని అభ్యంతరం**

**వచ్చే నెల 22న తీర్పు ప్రకటిస్తామన్న ధర్మాసనం**



హైదరాబాద్: గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల వివాదంపై దాఖలైన అప్పీళ్లలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం వాదనలు పూర్తి చేసింది. ఈ కేసులో వచ్చే నెల 22న తీర్పు వెల్లడిస్తామని స్పష్టం చేసింది. గతేడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను టీజీపీఎస్సీతో పాటు ఎంపికైన అభ్యర్థులు సవాల్ చేశారు. సింగిల్ జడ్జి మార్చి 10న విడుదలైన తుది మార్కుల జాబితా, మార్చి 30న ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ జాబితాను రద్దు చేస్తూ.. సమాధాన పత్రాలను మళ్లీ మూల్యాంకనం చేయాలని లేదా అది సాధ్యంకాకపోతే మెయిన్స్‌ను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని ఆదేశించారు. ఈ ఉత్తర్వులపై టీజీపీఎస్సీ, ఎంపికైన అభ్యర్థులు అప్పీళ్లు దాఖలు చేశారు. ఈ అప్పీళ్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పరీక్షలు నిబంధనల ప్రకారమే జరిగాయని, మూల్యాంకనంలో అవకతవకలకు ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొన్నారు. ఫలితాలు వెలువడిన తర్వాత అర్హత సాధించని వారు పిటిషన్లు వేయడం సరికాదని వాదించారు. రిట్ పిటిషనర్ల తరఫు న్యాయవాదులు మాత్రం ప్రభుత్వ ఆమోదం లేకుండా ఉద్యోగాల సంఖ్య పెంచడం నిబంధనలకు విరుద్ధమని, ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్‌టికెట్లు ఇవ్వడం అనుమానాలకు తావిస్తోందని వాదించారు. కేవలం కొద్ది పరీక్ష కేంద్రాల నుంచే అధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికయ్యారని, మూల్యాంకనంలో లోపాలు ఉన్నాయని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఇరుపక్షాల వాదనలు ముగియడంతో ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేస్తూ.. జనవరి 22న తుది తీర్పు వెల్లడిస్తామని ప్రకటించింది.



# బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలీదా జియా కన్నుమూత

### ఢాకాలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

ఢాకా : బంగ్లాదేశ్ రాజకీయాల్లో ఒక శకం ముగిసింది. మూడుసార్లు ప్రధానమంత్రి పదవిని చేపట్టి దశాబ్దకాలం దేశాన్ని పరిపాలించిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ అధినేత్రి ఖలీదా జియా మంగళవారం కన్నుమూశారు. తీవ్ర అనారోగ్యంతో ఢాకాలోని ఎవర్‌కేర్ ఆస్పత్రిలో ఉదయం 6 గంటల సమయంలో ఆమె తుదిశ్వాస విడిచారని పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్జా ఫఖ్రుల్ ఇస్లాం ఆలంగిర్ తెలిపారు. 80 ఏళ్ల జియా వృద్ధాప్య సమస్యలతో పాటు పలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు. నవంబర్ 23న ఛాతి ఇన్ఫెక్షన్‌తో ఆస్పత్రిలో చేరిన ఆమె ఆరోగ్యం నాలుగు రోజులకే మరింత క్షీణించింది. నవంబర్ 27న పరిస్థితి విషమించడంతో కరోనరీ కేర్ యూనిట్‌లో ప్రత్యేక చికిత్స అందించారు. కాలేయం, మూత్రపిండాలు, గుండె సంబంధిత వ్యాధులు, అధిక రక్తపోటు, మధుమేహం, కీళ్ల నొప్పులు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ వంటి సమస్యలు ఆమెను పూర్తిగా బలహీనపరిచాయి. చివరిసారిగా నవంబర్ 21న ఢాకా కంటోన్మెంట్‌లో జరిగిన సాయుధ బలగాల కార్యక్రమంలో ఆమె బహిరంగంగా కనిపించారు. జియా తుదిశ్వాస విడిచే వేళ కుమారుడు తారిఖ్ రెహ్మాన్, కోడలు జుబైదా, మనవరాలు జైమా ఆమె పక్కనే ఉన్నారు. పాకిస్తాన్ నుంచి బంగ్లాదేశ్ విమోచన ఉద్యమ నేత, మాజీ అధ్యక్షుడు జియాఉర్ రెహ్మాన్ సమాధి పక్కనే ఖలీదా జియాను ఖననం చేయనున్నారు. ఢాకాలోని షేర్%-%ఇ%-%బంగ్లా నగర్‌లో ఉన్న జియా ఉద్యాన్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని తాత్కాలిక ప్రభుత్వం నిర్ణయించింది. జియా మరణంతో దేశవ్యాప్తంగా మూడ్రోజుల జాతీయ సంతాపం ప్రకటించగా, అంత్యక్రియల ప్రార్థనల సందర్భంగా అదనంగా ఒక రోజు సాధారణ సెలవు ఇచ్చారు. భారతదేశం తరఫున విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. జియా మరణాన్ని వైరి పార్టీ అవామీ లీగ్ నేత షేక్ హసీనా పూడ్చలేని లోటుగా అభివర్ణించారు. దేశ తొలి మహిళా ప్రధానిగా బంగ్లాదేశ్ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో జియా కీలక పాత్ర పోషించారని ఆమె కొనియాడారు. జియా లేని ఖాళీని ఎవరూ భర్తీ చేయలేరని తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మొహమ్మద్ యూనుస్ వ్యాఖ్యానించారు. ఖలీదా జియా మరణంపై భారత ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ప్రపంచవ్యాప్తంగా పలువురు దేశాధినేతలు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## సుప్రీంకోర్టులో గంటల తరబడి

# వాదనలకు పుల్‌స్టాప్

**న్యాయవాదుల వాదనలకు నిర్ణీత సమయం**

**సీజేఐ సూర్యకాంత్ ఆదేశాలతో కొత్త ఎస్ఓపీ**

**ముందస్తుగా టైం, రాతపూర్వక నోట్స్ తప్పనిసరి**

**పెండింగ్ కేసులు తగ్గించడమే లక్ష్యం**

**సత్వర న్యాయానికి సుప్రీంకోర్టు సంస్కరణ**



న్యూఢిల్లీ: దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో మరో కీలక న్యాయసంస్కరణ అమల్లోకి వచ్చింది. కోర్టుల్లో గంటల తరబడి సాగుతున్న న్యాయవాదుల వాదనలకు ఇకపై కట్టడి చేయాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. కోర్టు సమయాన్ని ఆదా చేయడంతో పాటు, కేసుల విచారణను వేగవంతం చేసి సామాన్యుడికి సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా ఈ సరికొత్త విధానాన్ని (ఎస్ఓపీ) అమలు చేస్తున్నట్లు తెలిపింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆదేశాల మేరకు ఈ మేరకు సర్క్యులర్ జారీ అయ్యింది. దీని ప్రకారం ఇకపై న్యాయవాదులు తమ వాదనలను నిర్ణీత సమయంలోపే ముగించాల్సి ఉంటుంది. ముందస్తు ప్రణాళికతో రోజుకు ఎక్కువ కేసులను విచారించే అవకాశం ఉంటుందని, దీని ద్వారా పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించవచ్చని సుప్రీంకోర్టు భావిస్తోంది. కొత్త నిబంధనల ప్రకారం కేసు విచారణకు హాజరయ్యే సీనియర్ న్యాయవాదులు తమ వాదనలకు ఎంత సమయం అవసరమో ముందుగానే తెలియజేయాలి. విచారణ తేదీకి కనీసం ఒక రోజు ముందు సుప్రీంకోర్టు ఆన్‌లైన్ అప్పియరెన్స్ పోర్టల్ ద్వారా ఈ వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. మౌఖిక వాదనలతో పాటు లిఖితపూర్వక వాదనలకూ ప్రాధాన్యం ఇచ్చారు. విచారణకు మూడు రోజుల ముందే న్యాయవాదులు తమ వాదనల సారాంశాన్ని ఐదు పేజీలకు మించకుండా రాతపూర్వకంగా సమర్పించాలి. ఈ నోట్స్‌ను అడ్వకేట్ ఆన్ రికార్డ్ లేదా నోడల్ కౌన్సిల్ ద్వారా ఫైల్ చేయడంతో పాటు ప్రతివాదులకు కూడా అందజేయాలి. అలాగే కోర్టు కేటాయించిన లేదా న్యాయవాది ముందుగా పేర్కొన్న సమయానికే వాదనలు ముగించాలని స్పష్టం చేశారు. అనవసర సాగదీతకు తావివ్వకుండా విచారణను సమర్థవంతంగా నిర్వహించడమే ఈ కొత్త విధాన ఉద్దేశమని సుప్రీంకోర్టు తెలిపింది.

# కాలుష్యరహిత హైదరాబాదే లక్ష్యం



సూచించారు. నెలకు మూడు రోజులు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌లు నిర్వహించాలని, జనన-మరణ ధ్రువీకరణలు, ట్రేడ్ లైసెన్సులు వంటి సేవలను టెక్నాలజీ ద్వారా మరింత సులభంగా అందించాలని ఆదేశించారు. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలో ఏ ప్రాంతం అంధకారంలో ఉండకూడదని, వీధిదీపాలు అన్నీ వెలిగేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. దోమల నివారణ, అంటువ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. టోల్‌ఫ్రీ నంబర్‌కు వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, వచ్చే ఐదేళ్లకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అధికారుల సమన్వయం, ప్రజల సహకారంతోనే హైదరాబాద్ భవిష్యత్తు మరింత మెరుగ్గా ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు.

## సంక్రాంతి ముంగిట హైదరాబాద్-విజయవాడ హైవేపై ట్రాఫిక్ కష్టాలు ఉండకూడదు: మంత్రి కోమటిరెడ్డి

తెలుగు రాష్ట్రాల ప్రజలకు అతిపెద్ద పండుగైన సంక్రాంతి సమీపిస్తున్న వేళ, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ముఖ్యంగా పండుగ సమయంలో అత్యంత రద్దీగా ఉండే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జనవరి 8వ తేదీ నుంచే హైవేలపై వాహన రద్దీ గణనీయంగా పెరిగే అవకాశముందని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులు సురక్షితంగా, సజావుగా తమ గమ్యస్థానాలకు చేరుకునేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో హైవేలపై మరమ్మతులు లేదా ఇతర కారణాలతో లేన్‌లను మూసివేసే పనులను పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. వాహనాల రాకపోకలకు అన్ని లేన్‌లు అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ జామ్‌లను నివారించేందుకు కీలకమైన ప్రాంతాల్లో, జంక్షన్ల వద్ద అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలని మంత్రి ఆదేశించారు. అలాగే, ప్రయాణికులకు స్పష్టమైన సమాచారం ఇచ్చేలా సైన్ బోర్డులు, రాత్రి వేళల్లో కనిపించేలా హై విజిబిలిటీ బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు సంతోషంగా పండుగను జరుపుకునేలా, వారి ప్రయాణం సాఫీగా సాగేందుకు ప్రభుత్వం పూర్తి బాధ్యతతో పనిచేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## అసెంబ్లీ, మండలిలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను నియమించిన కేసీఆర్

**అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా హరీష్ రావు, సబిత, తలసాని**

**శాసనమండలి ఉపనేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**

**మండలి విప్‌గా దేశపతి శ్రీనివాస్‌కు బాధ్యతలు**

**అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ కేసీఆర్ కీలక నిర్ణయం**

తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ మరియు శాసన మండలిలో పార్టీ తరఫున వ్యవహరించాల్సిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను ఖరారు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా పార్టీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను కేసీఆర్ నియమించారు. అలాగే, శాసన మండలిలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలకు బాధ్యతలు అప్పగించారు. మండలిలో పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్‌ను ఎంపిక చేశారు. సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో, ఉభయ సభల్లో పార్టీ వ్యూహాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు కేసీఆర్ ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## రాష్ట్రంలో 2.33% తగ్గిన నేరాలు

వివరించారు. ఈగల్ పోలీసులు ఇతర రాష్ట్రాల్లోనూ ఆపరేషన్లు నిర్వహించి మత్తు నెట్‌వర్క్‌ను ఛేదిస్తున్నారన్నారు. సైబర్ నేరాలకు సంబంధించిన రికవరీల ద్వారా వేలాది బాధితులకు కోర్టుల ద్వారా నిధులు తిరిగి అందించామని చెప్పారు. రాష్ట్రంలో 509 మంది మావోయిస్టులు లొంగిపోయారని, వారిలో మెజారిటీ ఇతర రాష్ట్రాలకు చెందినవారని తెలిపారు. శిక్షల శాతం గత ఏడాదితో పోలిస్తే 3 శాతం పెరిగిందన్నారు. అలాగే ఈ ఏడాది నమోదైన మిస్సింగ్ కేసుల్లో ఎక్కువ మందిని సురక్షితంగా గుర్తించామని తెలిపారు. శాంతిభద్రతల పరిస్థితిపై వస్తున్న విమర్శలను తోసిపుచ్చిన డీజీపీ.. పోలీసు లెక్కలన్నీ పారదర్శకంగా, పక్కాగా ఉంటాయని స్పష్టం చేశారు. పోలీసు శాఖలో ఆత్మహత్యలను నివారించేందుకు కౌన్సెలింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, ప్రతి స్థాయిలో సిబ్బందిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించినట్లు తెలిపారు.

## గోదావరి జలాల తరలింపుపై ఏపీకి సీఎం రేవంత్ మద్దతు



చెప్పిన సీఎం మాటలు, ఏపీ మంత్రి బహిరంగంగా చేసిన వ్యాఖ్యలతో పూర్తిగా బట్టబయలయ్యాయన్నారు. ఆ సమావేశంలో తెలంగాణ సీఎం ఇచ్చిన అంగీకారంతోనే జూలై 31న గోదావరి వరద జలాల్లో 200 టీఎంసీల వరకు ఏపీ వినియోగించుకోవచ్చంటూ కేంద్ర జల సంఘం కీలక అనుమతి ఇచ్చిందని హరీశ్‌రావు తెలిపారు. ఈ నిర్ణయం జరిగి ఐదు నెలలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కర్ణాటక, మహారాష్ట్ర వంటి పక్కరాష్ట్రాలు అభ్యంతరాలు వ్యక్తం చేసినా తెలంగాణ ప్రభుత్వం మాత్రం స్పందించలేదన్నారు.తెలంగాణ విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడుగడుగునా అన్యాయం చేస్తోందని ఆరోపించిన హరీశ్‌రావు.. దీనికి నిరసనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీలో ఆందోళన చేపడితే బీఆర్ఎస్ పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తుందని తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టుపై మొదటి నుంచీ పోరాడింది బీఆర్ఎస్ అయితే, దాన్ని తమ విజయంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. బనకచర్లకు బదులు నల్లమలసాగర్ ప్రాజెక్టును ప్రతిపాదించినా తెలంగాణకు నష్టమేనని స్పష్టం చేశారు. ఏపీ జలదోపిడీకి అడ్డుకట్ట వేసేలా గోదావరి%-%నల్లమలసాగర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ తీర్మానానికి బీఆర్ఎస్ పక్షాన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. అసెంబ్లీలో చిల్లర రాజకీయ ప్రసంగాలు కాకుండా రాష్ట్ర రైతాంగానికి మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు సూచించారు.





# నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరగదు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### -మంత్రిని కలిసిన తెలంగాణ జర్నలిస్టు సంఘాల జేఏసీ

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- తెలంగాణలో గతంలో ఇచ్చిన మీడియా అక్రిడిటేషన్ కార్డుల కంటే అధికంగానే ఇస్తామని, నిజమైన జర్నలిస్టులకు తమ ప్రభుత్వ హయాంలో ఎలాంటి అన్యాయం జరగనివ్వబోమని రాష్ట్రసమాచార,పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అక్రిడిటేషన్ల జీవో 252 విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఏదైనా పొరపాట్లు ఉంటే త్వరలోనే జర్నలిస్టు సంఘాలతో సమావేశమై సవరిస్తామని అన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ(టీజేఏ జేఏసీ) నాయకులు మంత్రి పొంగులేటిని కలిసి జీవో 252 సవరణతో పాటు జర్నలిస్టుల ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అతి త్వరలో అన్ని జర్నలిస్టు సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని,అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని మరో జీవో తెస్తామని అన్నారు. డెస్క్ లో పనిచేసే వారికి, ఫీల్డ్ లో పనిచేసే జర్నలిస్టులకు అనేక సంక్షేమ పథకాలను అంచెలంచెలుగా అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సమాచార పౌరసంబధాల శాఖ స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక లకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో 252 మార్గదర్శకాలలోని అభ్యంతరాలను నోటిఫికేషన్‌కు ముందు సవరించాలని, చిన్న పత్రికలు, కేబుల్ ఛానెళ్లతో పాటు ఎంపానల్మెంట్ కాకుండా ఉన్న ఇతర పత్రికలకు సంబంధించిన ప్రతి జర్నలిస్టుకు వారి సీనియారిటీని పరిగణనలోకి తీసుకొని అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని వారు కోరారు.రెండు కార్డుల వ్యవస్థకు బదులుగా, డెస్క్ జర్నలిస్టులకు కూడా జర్నలిస్టుల మాదిరిగానే ఒకే అక్రిడిటేషన్ కార్డు వ్యవస్థను కొనసాగించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు అయిందని, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు 15 సంవత్సరాల సీనియారిటీ నిబంధన అసంబద్ధమని, ఈ నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన వారందరికీ ఎటువంటి షరతులు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలని, ఇందుకు కోసం వెంటనే ఆయా విభాగాలకు అధికారిక ఆదేశాలు జారీ చేయాలని కోరారు.జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు బీమా సౌకర్యం కల్పించాలని, 60 సంవత్సరాలు నిండిన జర్నలిస్టులందరికీ నెలకు రూ. పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని, జర్నలిస్టులకు దేశవ్యాప్తంగా రైల్వే ఫ్రీ పాసులు కల్పించాలని,అదేవిధంగా జర్నలిస్టుల వాహనాలకు టోల్ గేట్ ఫీజు నుంచి మినహాయింపు సదుపాయం కల్పించాలని వారు మంత్రిని కోరారు. మంత్రిని, కమీషనర్ ను కలిసిన వారిలో జేఏసీ కన్వీనర్లు మామిడి సోమయ్య(టీడబ్ల్యూజేఎఫ్), కే.కోటేశ్వర్ రావు(ఏడబ్ల్యూజేఏ), అనంచిన్ని వెంకటేశ్వరరావు(టీజే ఎస్ఎస్), పులిపలుపుల ఆనందం(ఐఎఫ్ డబ్ల్యూజే), రావికంటి శ్రీనివాస్(డబ్ల్యూజేఐ), గౌటి రామకృష్ణ, రాణా ప్రతాప్, కీర్తి సంతోష్ రాజు తదితరులున్నారు.



### అనన్య క్రియేషన్ వారి నూతన సినిమాని ప్రారంభించిన జనసేన నాయకులు ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి, డిసెంబర్ 30(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ లో అనన్య క్రియేషన్ వారి నూతన సినిమాని భద్రం సీ- కేర్ఫుల్ బ్రదర్ అనే నూతన సినిమా సూటింగ్ ను కూకట్‌పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మంగళవారం క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సినిమా లో హీరోగా నటిస్తున జనసైనికుడు నరేష్ రాయల్ ను, దర్శకుడు జక్కన్నను మరియు సినీ బృందాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ యువకులు ప్రభుత్వ ఉద్యోగాలపై ఆశ పెట్టు కోకుండా అందరూ కలసి స్వయం ఉపాధిగా కలిసి నిర్మించిన సందేశాత్మక చిత్రాలను ప్రజలు ఆదరించాలని కోరుకుంటని, ముఖ్యంగా ఈ సినిమాలో జనసైనికుడు హీరో గా నరేష్ రాయల్ నటించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



### వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని పూజలో పాల్గొన్న శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని.. ప్రత్యేక పూజలో పాల్గొన్న ప శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి .స్వామి వారి ఆశీస్సులతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో.. ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

### మౌళిక అంశాలపై పట్టు ఉద్యోగానికి తొలి మెట్టు

**ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన గూగుల్ ఇంజనీర్ రోహిత్ కీర్తాంకర్**



పటాన్ చెరు (వాయిస్ టుడే): సాంకేతిక ఇంటర్వ్యూలలో విజయం సాధించడానికి డేటా నిర్మాణాల పనితీరుపై అవగాహనతో పాటు మౌళిక అంశాలపై పట్టు తప్పనిసరని గూగుల్ ఏడీఎస్ సొల్యూషన్స్ ఇంజనీర్ కీర్తాంకర్ స్పష్టీకరించారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'గూగుల్ స్పీకర్ సెషన్: జాబితా, మ్యాప్, O(1) మ్యాజిక్' అనే అంశంపై మంగళవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. గీతంలోని గూగుల్ డెవలపర్ గ్రూప్ ఆన్ క్యాంపస్ (జీడీజీసీ) నిర్వహించిన ఈ కార్యక్రమంలో రోహిత్ పనితీరు ఆధారిత ఇంజనీరింగ్, డేటా నిర్మాణాలపై లోతైన అవగాహన కల్పించారు. సమయం, స్థల సంక్లిష్టత, సేకరణల ప్రాముఖ్యత, సరైన పనితీరును సాధించడానికి జాబితాలు, మ్యాపులు, సెట్ల ప్రభావవంతమైన ఉపయోగంపై రోహిత్ ప్రధానంగా దృష్టి సారించారు. బిగ్-ఓ సంజ్ఞామనం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, స్కేలబుల్ అప్లికేషన్లను నిర్మించడానికి మౌళిక అంశాలపై పట్టు సాధించాలన్నారు. ఆచరణాత్మక ఇంటర్వ్యూ వ్యూహాలను పంచుకున్నారు. విద్యార్థులు ప్రాథమిక పరిష్కారాలతో ప్రారంభించి, క్రమంగా వాటిని మెరుగుపరచాలని, తమ ఆలోచనా ప్రక్రియను స్పష్టంగా తెలియజేయాలని ప్రోత్సహించారు. ఇంటర్వ్యూ కోసం సన్నద్ధత, ప్లాట్ ఫామ్ ఆధారిత అభ్యాసం, వైఫల్యాల నుంచి నేర్చుకోవడంపై విద్యార్థులకు రోహిత్ మార్గదర్శనం చేశారు. జీడీజీసీ అధ్యక్షురాలు ఆశ్వికా ఖురానా, అతిథిని పరిచయం చేసి, ఇతర బృంద సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.



**కంది మండల కౌలంపేట గ్రామ శ్రీ అలవేలుమంగా పద్మావతి సహిత శ్రీనివాస క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు ఆలయ నిర్వాకులు గ్రామ పెద్దలు ఉదయం పంచామృత విశేష అభిషేకంతో మరియు లక్ష తులసిదళం పుష్ప అలంకరణతో విశేష దర్శనమిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వైకుంఠ (ముక్కోటి ) ఏకాదశి సందర్భంగా శ్రీ అలవేలుమంగా పద్మావతి సహిత శ్రీనివాస క్షేత్రం వైకుంఠ ద్వారా ప్రవేశం తదుపరి లక్ష తులసి దళార్చన మంగళహారతి తదనంతరం స్వామి వారి దర్శనం భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.**




### డా.బి.ఎస్.రావు స్మారక జీనల్ క్రీడా పోటీలు - 2025

జూబ్లీహిల్స్, (వాయిస్ టుడే): ది ది డా.బి.ఎస్.రావు స్మారక జోనల్ క్రీడా పోటీలు - 2025 డిసెంబర్ 29, 2025 న శ్రీ చైతన్య పాఠశాల, అమీర్పేట్ లో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలతో 11 శాఖలు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉత్సవ వాతావరణంతో నింపాయి.ఈ క్రీడా పోటీలను ఏజీఎం. శివరామకృష్ణ ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి రీజనల్ ఇంచార్జి, జోనల్ ఇన్చార్జ్, ఆల్ ఇండియా స్పోర్ట్స్ పర్సన్, డీన్స్ మరియు ప్రిన్సిపల్స్ హాజరయ్యారు.సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ వేడుకత -జాతీయ జెండా, క్రీడా జెండాల ఆవిష్కరణ, క్రీడా జ్యోతి, ప్రదర్శన, క్రీడా ప్రమాణ స్వీకారం మరియు మార్చ్ పాస్ట్ నిర్వహించబడ్డాయి. అనంతరం పరుగు పందాలు, ఖో-ఖో వాలీబాల్,త్రోబల్ షాట్ పుట్ వంటి వివిధ క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ మరియు సర్వతోముఖ అభివృద్ధిని (ప్రోత్సహిస్తూ విజయవంతంగా ముగిసింది.

### యాదగిరిగుట్ట వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రముఖ పుణ్యక్షేత్రంలో వైకుంఠ ఏకాదశి వేడుకల్లో, దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉదయం 5:30 నిమిషాలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఉత్తర ద్వాదర్శనం చేసుకున్నారు. అదేవిధంగా బీర్ల అయిలయ్య, భక్తులందరితో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రతిష్టామూర్తులను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేయాగ ఆలయ అధికారులు లడ్డుప్రసాదం స్వామి చిత్రపటాన్ని అందజేశారు.

### యాదాద్రి భువనగిరిజిల్లా ఎస్పీగా భాద్యతలు స్వీకరించిన అక్షాంశ్ యాదవ్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీగా అక్షాంశ్ యాదవ్ మంగళవారం భాద్యతలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన ఆదేశాల మేరకు రాచకొండ కమీషనరేట్ పరిధిలో ఉన్న యాదాద్రి భువనగిరి జోన్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా యాదాద్రి భువనగిరి జిల్లాగా ఏర్పాటు అయింది. ఈ మేరకు ఇప్పటి వరకు డీసీపీగా భాద్యతలు నిర్వర్తించిన అక్షాంశ్ యాదవ్ ఎస్పీగా భాద్యతలను స్వీకరించారు.

### శ్రీ కరిగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో పరమేశ్వర్ రెడ్డి దంపతుల పూజలు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉప్పల్ స్వరూప్ నగర్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో దేవాలయ నిర్వాహకులు శ్రీనివాస్ శర్మ ,వెంకటేశ్వర పంతులు శ్రీనివాస్ పంతులు ,కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,మోదుగు శేఖర్ రెడ్డి,మోదుగు మోహన్ రెడ్డి, కనిగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు బైకుమల్లా రమేష్ గుప్తా,శ్రీనివాస్ రెడ్డి,సత్తి రెడ్డి,ఆనంద్ ప్రభు ,హనుమంత్,శమీర్పేట్ రాకేష్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,నర్సింహ చారి,పవన్ కుమార్,సత్తి రెడ్డి,అంజి రెడ్డి,మధుకర్ రెడ్డి ,తుమ్మల దేవేందర్ రెడ్డి భాస్కర్ రెడ్డి ,జ్ఞేశ్వర్ గుప్తా ,సంతోష్,సారయ్య,వెంకటేశ్వర్లు,ఆంజనేయులు గౌడ్ ,ఆనంద్ ,సంతోష్ ,చారి రాఘవేందర్ పాల్గొన్నారు.



### యాదగిరిగుట్ట వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి ప్రముఖ పుణ్యక్షేత్రంలో వైకుంఠ ఏకాదశి వేడుకల్లో, దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు

ఈ సందర్భంగా ఉదయం 5:30 నిమిషాలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఉత్తర ద్వారం గుండా దర్శనం ఇవ్వగా బీర్ల అయిలయ్య భక్తులందరితో కలసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రతిష్టామూర్తులను దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేయాగ ఆలయ అధికారులు లడ్డుప్రసాదం స్వామి చిత్రపటాన్ని అందజేశారు.



## వంగవీటి మోహనరంగాకు నివాళులర్పించిన చందు జనార్ధన్

విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 30: దివంగత శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఏ ఒక్క కులానికో పరిమితమైన శక్తి కాదని, ఆయన అందరివాడని కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ నివాళులర్పించారు. మంగళవారం వన్ టౌన్ లోని శంకర్ కేర్ సెంటర్ వద్ద ఉన్న రాధా రంగా మిత్రమండలి నాయకులు వడ్లాని మాధవరావు కార్యాలయానికి ఆయన ఆహ్వానం మేరకు విచ్చేసిన చందు జనార్ధన్ రంగా చౌక్ లోని వంగవీటి రంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చందు జనార్ధన్ మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి రంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన మహా వ్యక్తిని అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ స్వర్గీయ రంగా పేరు చిరస్థాయిగా నిలిచి ఉందని ఆయన అన్నారు. రాధా రంగా మిత్రమండలి నాయకులు వడ్లాని మాధవరావు మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహనరంగా మహోన్నత వ్యక్తి అని, ఆయన ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వర్గీయ రంగాతో తనకున్న అనుబంధాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు ముద్దాని లీలా ప్రసాద్, పల్లంటి దుర్గారావు, రంగా విగ్రహ కమిటీ సభ్యులు కుప్పా విజయభాస్కర్ శర్మ,మజ్జి మురళి, సీనియర్ పాత్రికేయులు ఎం.వి. సుబ్బారావు, అడపా ప్రతాప్ చంద్, ఆటో యూనియన్ నాయకులు బంక ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డికి ఘన సన్మానం

### మున్నూరు కాపు నిత్యాన్న సత్ర సంఘ భవనంలో డా. కొండ దేవయ్య పటేల్ ఆధ్వర్యంలో సత్కారం

వేములవాడ : వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శనం అనంతరం ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డి వేములవాడ మున్నూరు కాపు నిత్యాన్న సత్ర సంఘ భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు డా. కొండ దేవయ్య పటేల్ ఆధ్వర్యంలో ఉట్కూరి నరేందర్ రెడ్డికి ఘన సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నరేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి, రాజరాజేశ్వర స్వామి చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం మున్నూరు కాపు నిత్యాన్న సత్ర భవన నిర్మాణ పనులు, అన్నదాన సత్ర నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, మున్నూరు కాపు నిత్యాన్న సత్రం చేపడుతున్న అన్నదాన కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ సత్రం మరింత అభివృద్ధి చెంది, భక్తులు మరియు పేదలకు విస్తృత సేవలు అందించాలని ఆకాంక్షించారు. సమాజ సేవలో ఇటువంటి కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## వేములవాడ రైల్వే ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి

### మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇవ్వాలి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కొండ దేవయ్య పటేల్ విజ్ఞప్తి

వేములవాడ : దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయం సమీపంలో ప్రతిపాదిత రైల్వే లైన్, రైల్వే స్టేషన్ నిర్మాణం కారణంగా భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ ధర ప్రకారం న్యాయమైన నష్టపరిహారం అందించాలి అని రైతులు డిమాండ్ చేస్తున్నారు . వేములవాడ ఆలయ పరిసరాలు, టీటీడీ, మున్సిపల్ పట్టణ కేంద్ర పరిధిలో ఉన్న భూములు ఇంటి నిర్మాణానికి, వాణిజ్య అవసరాలకు అత్యంత విలువైనవిగా మారాయి. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఒక గుంట భూమి విలువ రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు, ఒక ఎకరం భూమి ధర రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు మార్కెట్లో ఉంది.

అయితే సుమారు 10 సంవత్సరాల క్రితం మండల కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గెజిట్ ద్వారా సుమారు 300 ఎకరాల భూములను బ్లాక్ చేయడంతో, రైతులు తమ అవసరాల నిమిత్తం కూడా భూములు అమ్ముకునే అవకాశం లేకుండా పోయిందని బాధితులు వాపోతున్నారు.

మూడు సంవత్సరాల క్రితం రైల్వే అధికారులు పోలీసుల సమక్షంలో సర్వే నిర్వహించి, ఆలయానికి కొంత దూరంలో ఉన్న భూముల రైతులకు మాత్రమే 70 శాతం మందికి తక్కువ రేటుతో పరిహారం చెల్లించగా,

ఆలయం పక్కన ఉన్న అధిక విలువ గల భూములకు ఇప్పటికీ పరిహారం ఇవ్వలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు రైతులు విజ్ఞప్తి చేస్తూ మిగిలిన భూములకు మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నారు. ఇదే అంశంపై పార్లమెంట్ సమావేశాల సందర్భంగా లిరాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య (బీసీ జాతీయ అధ్యక్షులు, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్)లితో పాటు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. కొండ దేవయ్య పటేల్ కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ను పార్లమెంట్లో కలిసి వేములవాడ రైల్వే భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రైల్వే మంత్రి స్పందిస్తూ,

“ఒక సంవత్సరం క్రితం కూడా ఈ అంశం నా దృష్టికి వచ్చింది. కొంతమంది రైతులకు పరిహారం ఇచ్చారు, కానీ ఆలయం పక్కన ఉన్న భూములకు ఇవ్వలేదని మీరు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి మీకు న్యాయం జరిగేలా చూస్తాం” అని హామీ ఇచ్చినట్లు డా. కొండ దేవయ్య పటేల్ తెలిపారు.

అయితే ఇప్పటికీ స్పష్టమైన పరిష్కారం లేకపోవడంతో రైతులు మరోసారి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

?? సరైన పరిహారం ఇవ్వని పక్షంలో,

?? మండల కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భూముల బ్లాక్ను

# అడుగడుగునా ఆధ్యాత్మికత ఉట్టిపడిన మాళవిక ఆనంద్ సంగీత విభావరి

### కోకిల గానం ఎన్ని సార్లు విన్న చెవికి ఇంపుగానే ఉంటుంది

### యువ గాన కోకిల మాళవిక ఆనంద్ స్వరం అంతే సొంపుగా ఉంటుంది





హైదరాబాద్,డిసెంబర్ 30: భారతరత్న, ఆనాటి భారతగాన కోకిల “లతా మంగేష్కర్” కు శ్రద్ధాంజలి సందర్భంగా “లగ్ జా గలే” స్వర మాలికను, నేటి మన యువ గాన కోకిల మాళవిక ఆనంద్ తెలంగాణ సరస్వతి పరిషత్ హాల్, రామ్ కోటి లో ఘనంగా గాత్ర కచేరి చేశారు.

యుగళగీతాలతో పాటు దేశ రక్షణకు అనునిత్యం పోరాడే సైనికులకు ఉత్తేజాన్ని ఇచ్చే ప్యాట్రియోటిక్ పాటలతో పాటు భక్తి పారవశ్య పాటలు కూడా మన నవ యువ “మాళవిక” స్వరమాలికలో కొన్ని ఆణిముత్యాలు సభికులను పారవశ్యంలో ముంచేసింది. స్వర్గీయ భారతరత్న లతా మంగేష్కర్ ఆలపించిన గీతాలను అద్భుతంగా ఆలపించడమే కాక అనేక భజన గీతాలను యువ గాన కోకిల, ఆల్ ఇండియా రేడియో గ్రేడెడ్ ఆర్టిస్ట్ మాళవిక ఆనంద్ ఆలపించి ప్రేక్షకులను అలరించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, శ్రీరామ సాంస్కృతిక సంస్థ శ్రీరామ యువరాగం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్ హాల్లో జరిగిన కార్యక్రమం ప్రేక్షకులను కట్టిపడేసింది. బహుముఖ ప్రజ్ఞాశాలి మాళవిక ఆనంద్, ఇప్పటి వరకు 700 పైచిలుకు కచేరీలు, చేయడమే కాకుండా మూడుసార్లు అమెరికా, ఒకసారి దుబాయిలో తన సంగీత విభావరి లో గళాన్ని వినిపించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ప్రపంచ తెలుగు మహాసభలలో ఆధ్యాత్మిక గాయనిగా వేదికలు పంచుకోవడం, అనర్గళంగా 8 భాషలు తెలుగు, హిందీ, కన్నడ, మరాఠీ, మలయాళీ, జోధ్పూర్, ఉర్దూ భాషలు మాట్లాడడం మాళవిక సొంతం. ప్రార్థన గీతంతో జ్యోతి ప్రజలను తో ప్రారంభమైన కార్యక్రమంలో సహ గాయకులుగా సంతోష్ పిట్ల, తరుణ్ రాఘవేంద్ర, పిన్నమరాజు శ్రీ రమణి వి.సాహితీ చేపూరి శ్రేయ తమ గానాలు అందించగా కార్యక్రమ వ్యాఖ్యాతగా, ఎన్ లలిత అద్భుతంగా హిందీ, ఇంగ్లీష్ లో వ్యాఖ్యానం అలవోకగా సాగించింది.

### ఆధ్యాత్మిక గాయానికి అద్భుత పురస్కారం

ఇదే వేదికపై కుమారి మాళవిక ఆనంద్ కు శ్రీరామ సాంస్కృతిక సంస్థ శ్రీరామ యువరాగం ఆర్ట్ థియేటర్స్, సంయుక్తంగా బాలు లతా మంగేష్కర్ ఆత్మీయ పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ గా శ్రీరామ సాంస్కృతిక సంస్థ కోఆర్డినేటర్ రవికుమార్ కార్యక్రమం సమన్వయం చేయగా, చంద్రశేఖర్ గొర్తి కార్యక్రమం ఆసాంతం పర్యవేక్షించారు. మొత్తంగా స్వర్గీయ, భారతరత్న అవార్డు గ్రహీత లతా మంగేష్కర్, గొంతులో జాలువారిన పాటలు మాళవిక ఆనంద్ పాడి అలరించారు. సుచిత వివేకానందుల గారాల పట్టి మాళవిక. ఆ ఇంట నిత్యం సరస్వతి సరిగమలు ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి మరియు ఎక్కడ చూసినా జ్ఞాపికలతో పాటు ప్రశంసా పత్రాలు దర్శనమిస్తాయి.



## ముక్కోటి ఏకాదశి రోజున కాణిపాకం వినాయకుడిని దర్శించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

### కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రత్యేక పూజలు తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థన

ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాణిపాకంలో వెలసిన శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం రాత్రి అత్యంత విశేషమైన ముక్కోటి ఏకాదశి (పుత్రదా ఏకాదశి) రోజున సుప్రసిద్ధ వినాయక స్వామి ఆలయానికి చేరుకున్న ఎంపీ రవిచంద్ర కుటుంబ సభ్యులతో కలిసి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు కిషన్–శశిరేఖ, వద్దిరాజు దేవేందర్–ఇందిర, వద్దిరాజు రవిచంద్ర–విజయలక్ష్మి, వద్దిరాజు వెంకటేశ్వర్లు–ఉమా మహేశ్వరి, శీలం సత్యనారాయణ–లక్ష్మీ, డాక్టర్ జే.ఏన్.వెంకట్–సునీత, వద్దిరాజు శ్రీనివాస్–శిల్ప, బోరిగం విజయ్–మాధవి, డాక్టర్ గంగుల గంగాభవాని, రౌతు కనకయ్య–సుధారాణి, ఈ. వెంకటేశ్వర్లు–వసంతలక్ష్మీ, బోరిగం సోమయ్య–స్వరూపారాణి, వద్దిరాజు ప్రీతమ్, నందన్, సుశ్రుత్, సాన్విత్, గంగుల సనవ్, గంగుల సౌరవ్, బోరిగం హుర్దిత్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సహా కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు పలికారు. అనంతరం వినాయక స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

### తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలి :ఎంపీ వద్దిరాజు

ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం పాడి పంటలు, శాంతి సౌభాగ్యాలతో చిరకాలం సుభిక్షంగా వర్ధిల్లాలని శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని వినాయకుడిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.

## NAA ANVESHANA యూట్యూబ్ ఛానల్పై లాలాగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు - దర్యాప్తు ప్రారంభం



హైదరాబాద్ :మహిళల భద్రత, గౌరవాన్ని కాపాడే దిశగా WOMEN SAFETY ORGANIZATION% కీలక చర్యకు శ్రీకారం చుట్టింది. NAA ANVESHANA%µµ యూట్యూబ్ ఛానల్ మరియు ఆ ఛానల్ హోస్ట్ అన్వేష్ మహిళలపై అవమానకరమైన, అశ్లీల వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపిస్తూ, లాలాగూడ పోలీస్ స్టేషన్లో అధికారికంగా ఫిర్యాదు నమోదు చేయబడింది. ఈ ఫిర్యాదును లాలాగూడ పోలీస్ స్టేషన్ సీఐ గారు స్వీకరించి, ప్రాథమిక పరిశీలన అనంతరం చట్టపరమైన దర్యాప్తు ప్రారంభించారు. సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లలో ప్రసారమైన వీడియోలు, వ్యాఖ్యలు, కంటెంట్ను ఆధారంగా తీసుకుని పూర్తి స్థాయిలో విచారణ జరపనున్నట్లు సమాచారం. సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసే అంశాన్ని కూడా పోలీసులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ వ్యవహారంలో మీడియా సంస్థలు కూడా మహిళల భద్రతకు అండగా నిలుస్తూ, నిజాలను ప్రజల ముందుకు తీసుకువచ్చే బాధ్యతను నిర్వర్తిస్తున్నాయి. ఈ సందర్భంగా WOMEN SAFETY ORGANIZATION ప్రతినిధులు మాట్లాడుతూ

మహిళలను కించపరిచే మాటలు, అశ్లీల భాష, అవమానకరమైన కంటెంట్ను సహించేది లేదని స్పష్టం చేశారు. భారతదేశం గురించి అయినా, ఏ మతం గురించి అయినా, మహిళల గురించి అయినా అవమానకరంగా మాట్లాడే ఏ ఛానల్ అయినా సరే, చట్టం ముందు జవాబుదారీ కావాల్సిందేనని హెచ్చరించారు.

అలాగే ప్రజలకు పిలుపునిస్తూ.. NAA ANVESHANA యూట్యూబ్ ఛానల్ను అన్సబ్స్క్రైబ్ చేసి, రిపోర్ట్ చేయాలని, ఇలాంటి కంటెంట్పై మౌనం వీడాలని “మనం ఏమి చేయగలం?” అని అనుకోకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. మహిళల భద్రత కేవలం సంస్థల బాధ్యత మాత్రమే కాదని, సమాజం మొత్తం భాగస్వామ్యం కావాల్సిన అంశమని వారు పేర్కొన్నారు. సోషల్ మీడియా స్వేచ్ఛ పేరుతో మహిళలపై దాడులు అనుమతించబోమని, అవసరమైతే ఇలాంటి మరిన్ని ఛానళ్లపై కూడా వరుస ఫిర్యాదులు చేస్తామని WOMEN SAFETY ORGANIZATION స్పష్టం చేసింది.

LETS SHOW THE STRENGTH OF AN INDIAN అని నినదిస్తూ, మహిళల గౌరవ పరిరక్షణ కోసం చట్టబద్ధమైన పోరాటం కొనసాగుతుందని సంస్థ ప్రకటించింది.

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా తిరుమలలో శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనం

### వైకుంఠ ద్వారం ద్వారా ప్రత్యేక దర్శనం - తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థించిన ఎంపీ వద్దిరాజు



తిరుమల ఎ 30 డిసెంబర్ 2025: ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి / పుత్రదా ఏకాదశి) పర్వదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున కలియుగ ఇష్టదైవమైన శ్రీవెంకటేశ్వర స్వామి వారిని అత్యంత విశేషమైన ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వారం (వైకుంఠ ద్వారం) ద్వారా దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఈ పవిత్ర దర్శన కార్యక్రమంలో వద్దిరాజు కిషన్%–%శశిరేఖ, వద్దిరాజు దేవేందర్%–%ఇందిర, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర%–%విజయలక్ష్మి, వద్దిరాజు వెంకటేశ్వర్లు%–%ఉమా మహేశ్వరి, శీలం సత్యనారాయణ%–%లక్ష్మి, డాక్టర్ జే.ఎన్.వెంకట్%–%సునీత, వద్దిరాజు శ్రీనివాస్%–%శిల్ప, బోరిగం విజయ్%–%మాధవి, డాక్టర్ గంగుల గంగాభవాని, రౌతు కనకయ్య%–%సుధారాణి, ఈ.వెంకటేశ్వర్లు%–%వసంతలక్ష్మి, బోరిగం సోమయ్య%–%స్వరూపారాణి, మరికల్ పోత సుధీర్ కుమార్, ఊసా రఘు, కూసం శ్రీనివాసులు, ఎస్.విజయ్ కుమార్, ఆర్.విక్రమ్ కుమార్, కే.గణేష్, గోళ్లముడి కిరణ్, వద్దిరాజు ప్రీతమ్, నందన్, సుశ్రుత్, సాన్విత్, గంగుల సనవ్, గంగుల సౌరవ్, బోరిగం హుర్దిత్య తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఎంపీ రవిచంద్ర సహా కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు అందించారు. అలాగే ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఆయన అన్న దేవేందర్ స్వామివారికి తమ తలనీలాలు సమర్పించారు. మరోవైపు, వద్దిరాజు విజయలక్ష్మి తన పుట్టినరోజు సందర్భంగా శ్రీవెంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రంలో కేక్ కట్ చేయడం విశేషంగా నిలిచింది.

### తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలి : ఎంపీ వద్దిరాజు

ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ప్రజలు పాడి పంటలతో, శాంతి సౌభాగ్యాలతో చిరకాలం వర్ధిల్లాలని శ్రీవెంకటేశ్వర స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిండైన ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.

# వేములవాడ రైల్వే ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి

**మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇవ్వాలి**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు**

**కొండ దేవయ్య పటేల్ విజ్ఞప్తి**



వేములవాడ : దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయం సమీపంలో ప్రతిపాదిత రైల్వే లైన్, రైల్వే స్టేషన్ నిర్మాణం కారణంగా భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ ధర ప్రకారం న్యాయమైన నష్టపరిహారం అందించాలి అని రైతులు డిమాండ్ చేస్తున్నారు . వేములవాడ ఆలయ పరిసరాలు, టీటీడీ, మున్సిపల్ పట్టణ కేంద్ర పరిధిలో ఉన్న భూములు ఇంటి నిర్మాణానికి, వాణిజ్య అవసరాలకు అత్యంత విలువైనవిగా మారాయి. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఒక గుంట భూమి విలువ రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు, ఒక ఎకరం భూమి ధర రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు మార్కెట్‌లో ఉంది.

అయితే సుమారు 10 సంవత్సరాల క్రితం మండల కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గెజిట్ ద్వారా సుమారు 300 ఎకరాల భూములను బ్లాక్ చేయడంతో, రైతులు తమ అవసరాల నిమిత్తం కూడా భూములు అమ్ముకునే అవకాశం లేకుండా పోయిందని బాధితులు వాపోతున్నారు.

మూడు సంవత్సరాల క్రితం రైల్వే అధికారులు పోలీసుల సమక్షంలో సర్వే నిర్వహించి, ఆలయానికి కొంత దూరంలో ఉన్న భూముల రైతులకు మాత్రమే 70 శాతం మందికి తక్కువ రేటుతో పరిహారం చెల్లించగా,

ఆలయం పక్కన ఉన్న అధిక విలువ గల భూములకు ఇప్పటికీ పరిహారం ఇవ్వలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు రైతులు విజ్ఞప్తి చేస్తూ మిగిలిన భూములకు మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నారు. ఇదే అంశంపై పార్లమెంట్ సమావేశాల సందర్భంగా లిరాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య (బీసీ జాతీయ అధ్యక్షులు, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్)లితో పాటు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. కొండ దేవయ్య పటేల్ కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ను పార్లమెంట్‌లో కలిసి వేములవాడ రైల్వే భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రైల్వే మంత్రి స్పందిస్తూ, "ఒక సంవత్సరం క్రితం కూడా ఈ అంశం నా దృష్టికి వచ్చింది. కొంతమంది రైతులకు పరిహారం ఇచ్చారు, కానీ ఆలయం పక్కన ఉన్న భూములకు ఇవ్వలేదని మీరు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి మీకు న్యాయం జరిగేలా చూస్తాం" అని హామీ ఇచ్చినట్లు డా. కొండ దేవయ్య పటేల్ తెలిపారు. అయితే ఇప్పటికీ స్పష్టమైన పరిష్కారం లేకపోవడంతో రైతులు మరోసారి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరైన పరిహారం ఇవ్వని పక్షంలో, మండల కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భూముల బ్లాక్‌ను (గెజిట్) తొలగించి, భూములు అమ్ముకునే హక్కు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రైల్వే ప్రాజెక్టు పేరుతో రైతులను ఆర్థికంగా నష్టపెట్టకుండా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని వేములవాడ రైల్వే భూములు కోల్పోతున్న రైతుల తరపున డా. కొండ దేవయ్య పటేల్ విజ్ఞప్తి చేశారు.




# మున్నూరు కాపులు ఐక్యంగా నిలవాలి

**వంగవీటి ఆశ కిరణ్**

**రంగా ఆశయాలే మన దిశ**

**కాపుల ఐక్యతతోనే రాజకీయ, సామాజిక బలం**



సూర్యాపేట రూరల్ : మున్నూరు కాపులంతా కుల, ప్రాంత, వ్యక్తిగత భేదాలను పక్కనపెట్టి ఐకమత్యంతో కలిసిమెలిసి ముందుకు సాగాలని వంగవీటి మోహన్ రంగా కుమార్తె వంగవీటి ఆశ కిరణ్ పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట రూరల్ మండలం బాలెం గ్రామంలో ప్రవాస భారతీయుడు సంఘని రజనీకాంత్ నివాసంలో నిర్వహించిన మున్నూరు కాపుల ఆత్మగౌరవ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆశ కిరణ్ మాట్లాడుతూ.. మున్నూరు కాపులు చరిత్రలో ఎన్నో పోరాటాలు చేసి గుర్తింపు తెచ్చుకున్నారని, అయితే నేటి కాలంలో మరింత ఐక్యత, సంఘటిత శక్తి అవసరమని అన్నారు.

వంగవీటి మోహన్ రంగా ఆశయాలు %-% సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ అనే లక్ష్యాలను మున్నూరు కాపులు ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. "మున్నూరు కాపులకు భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చినా, మీ ఇంటి ఆడబిడ్డగా మీ పక్కనే నిలబడతాను" అంటూ భరోసా ఇచ్చారు. కాపులు రాజకీయంగా, సామాజికంగా బలంగా ఎదగాలంటే ఒక్క గొంతుతో మాట్లాడే స్థితి రావాలని ఆమె స్పష్టం చేశారు.

అనంతరం కరీంనగర్ జిల్లా వేములవాడలో జరగనున్న జర్నలిస్టు ఫోరం క్రికెట్ పోటీల కరపత్రాన్ని ఆశ కిరణ్ ఆవిష్కరించారు. క్రీడలు యువతను ఐక్యం చేసి, సమాజంలో సౌహార్దాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ అధ్యక్షుడు సంఘని రజనీకాంత్, పటేల్ యూత్ ఫోర్స్ ఫౌండర్ కొత్త లక్ష్మణ్ పటేల్, మున్నూరు కాపు సంఘం నాయకులు పుట్ట కిషోర్,ఎలిమినేటి రమేష్ వాసల వెంకటేష్,తుడి జనార్దన్, రామశెట్టి శ్రీనివాన్, యువత, పెద్ద సంఖ్యలో కాపు వర్గానికి చెందిన ప్రముఖులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా అయ్యేలా చర్యలు తీసుకోండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 30(వాయిస్ టుడే): నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జగతగిరిగుట్ట పరిధిలో ప్రశాంతంగా జరిగేలా ఏర్పాటు చెయ్యాలని నిఘా, భద్రత పెంచాలని కోరుతూ నేడు సిపిఐ ఆధ్వర్యంలో సీఐ వెంకటేష్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు సీఐ బెల్ట్ షాప్ లు ఈ రెండు రోజులు ఎట్టి పరిస్థితులో నడవకుండా కఠినమైన ఆదేశాలు జారిచేయ్యాలని, అదే విధంగా స్టేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ లాస్ట్ బస్టాప్, స్మశాన వాటిక, ఈ సేవ సెంటర్, హెచ్ఎంటి స్మశాన వాటిక, రింగ్ బస్తి చౌరస్తా, ప్రభుత్వ పాఠశాలల దగ్గర, దేవాలయం మెట్ల దగ్గర, హెచ్ఎంటి ఖాళీ స్థలంలో, రాజీవ్ గృహకల్ప కాని స్థలాల్లో, బెల్ట్ షాపులు, గుట్ట చౌరస్తా తదితర ప్రాంతంలో నిత్యం గస్తీ ఉండేలా ఏర్పాటు చేయాలని కోరారు. గత సంవత్సరం కూడా ప్రశాంతంగా జరిగిందని ఈ సంవత్సరం కూడా ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అవసరమైతే పత్రిక ప్రకటనను విడుదల చేయాలని కోరడం జరిగింది. సీఐ స్పందిస్తూ శాంతి భద్రత ల రక్షణ కోసం తమ వంతుగా పనిచేస్తామని చెప్పి,ఆయా బస్తిల మరియు బెల్ట్ షాప్ ల వివరాలను రాసుకొని ఎలాంటి గొడవలు జరగకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు,రాములు , కోశాధికారి సదానంద్, జర్నలిస్టు రామస్వామి, సిపిఐ నాయకులు సాయిలు, కే వెంకటేష్, శ్రీనివాస్ చారి, రాధాకృష్ణ, శ్రీనివాస్ యాదవ్, కుమారస్వామి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మర్యాదపూర్వకంగా కలిసిన పిడిఎస్ఎల్ యూకే అధినేత పుప్పాల క్రాంతి కుమార్



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 30( వాయిస్ టుడే): ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని దేశ విదేశాల్లో మరింత పెంచుతూ, ముఖ్యంగా యూకేలో తెలంగాణ వాసులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పిడిఎస్-ఎల్ యూకే సంస్థ కీలక పాత్ర పోషిస్తున్నదని ప్రశంసించారు. రాష్ట్రంలోని ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించినందుకు పుప్పాల క్రాంతి కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా భవిష్యత్తులో కూడా తెలంగాణ యువత అభివృద్ధి, రాష్ట్ర ప్రతిష్ఠను అంతర్జాతీయ స్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా పిడిఎస్ఎల్ యూకే సంస్థ సేవలు కొనసాగించాలని కేసీఆర్ ఆకాంక్షించారు.

## గిరి ప్రదక్షిణ కు దారి, దేవాలయ గుట్ట మీదకి మెట్ల దారి, మరియు కళ్యాణ మండపానికి ఛానల్ గేట్లను ప్రారంభించిన శ్రీ కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 30(వాయిస్ టుడే): అనంతరం శ్రీశైలం గౌడ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ దేవాలయం అభివృద్ధికి నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, లక్ష్మీ నరసింహ స్వామి కృప ఎల్లప్పుడూ ప్రజలందరి పైన ఉండాలని, లక్ష్మీ నరసింహ స్వామి దయవల్ల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేకేఎమ్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ కూన శ్రీనివాస్ గౌడ్ ఆలయ కమిటీ చైర్మన్ ఇంద్రసేన గుప్తా ఉపాధ్యక్షులు ఎన్ శ్రీరాములు ఆర్ యాదగిరి ప్రధాన కార్యదర్శి ఈ సురేష్ కోశాధికారి, నరసింహారెడ్డి కార్యదర్శి, మరియు శంకర్ రెడ్డి ఇంద్రసేనారెడ్డి రవీందర్ గౌడ్ టీవీ శ్రీను భాస్కర్ రెడ్డి మోహన్ రెడ్డి సిహెచ్ బుచ్చి రెడ్డి అంజి యాదవ్ గోవర్ధన్ రెడ్డి ఐ యాం సాగర్ మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు కూన రాఘవేంద్ర గౌడ్ చౌడ శ్రీనివాస్ నాగిళ్ల శ్రీనివాస్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి గౌడ్ శెట్టి శివ ఈశ్వరరావు షాకీర్, వెంకట్, నర్సింగరావు, మురళి, ప్రభాకర్ రెడ్డి మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ డిసెంబర్30( వాయిస్ టుడే): వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 280వ డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం మరియు గోవింద రాజా స్వామి ఆలయం కమిటీ ఆహ్వానం మేరకు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కే. నరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గణేష్, ధర్మకర్తలు వేణు గౌడ్, బుచ్చిరెడ్డి, రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిల్లి ఆంజనేయులు, సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, బోయిని వెంకటేష్, శ్రీధర్ వర్మ, కళ్యాణ్ గౌడ్, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, గోగికర్ కరణ్, జలీల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థులు




సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా డిసెంబర్-30 వాయిస్ టుడే: ఇడాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఇగ్నైట్ గ్రాండ్ ఫైనల్ పోటీల లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయిలో ఘన విజయాలు సాధించారు. ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన ఇడాక్ ఇగ్నైట్ గ్రాండ్ ఫైనల్ పోటీల్లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న పోటీదారులతో పోటీపడి, వివిధ కేటగిరీ లలో ఉత్తమ ప్రదర్శన ఇచ్చి బహుమతులు అందుకున్నారు.ఫలితాల్లో ఎం. సంప్రీత్ సంగీత వాయిద్య విభాగంలో ప్రథమ బహుమతి, ఎం. సాత్విక గానం విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. అకాడెమిక్స్ విభాగంలో పి. కృశిక, ఆర్. వికాస్ ఇద్దరూ ప్రథమ బహుమతి గెలుచుకొని తమ ప్రతిభను నిరూపించారు.అదేవిధంగా డి.ఎస్. జతిన్ సంగీత వాయిద్య విభాగంలో ద్వితీయ బహుమతి, ఎం. సంచిత్ రోల్ ప్లే విభాగంలో ద్వితీయ బహుమతి సాధించారు. కె. శ్రీహిత శాస్త్రీయ నృత్య విభాగంలో తృతీయ బహుమతి పొందగా, ఐరా మాన్వా రోల్ ప్లే విభాగంలో అద్భుత ప్రదర్శనకు గాను ప్రత్యేక జ్యూరీ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, ఉపాధ్యాయ బృందం విజేతలను అభినందించి, ఉపాధ్యాయుల మార్గనిర్దేశం ,తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఘన విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని వారు తెలిపారు.విజేతలకు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## జనవరి 5 నాటికి మహాజాతర పనులన్నీ పూర్తవ్వాలి: మంత్రి సీతక్క

తాడ్వాయి: మేడారంలో కొలువైన సమ్మక్క, సారలమ్మ మహాజాతర పనులను జనవరి 5 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. మేడారంలో జరుగుతున్న రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, గద్దెల ప్రాంగణాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. కొన్ని శాఖల పనులు పురోగతిలో ఉన్నప్పటికీ రహదారుల అభివృద్ధి విషయంలో మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో అధికారులందరూ అంకితభావంతో పనిచేసి పనులను పూర్తి చేయాలన్నారు. మంత్రి వెంట కలెక్టర్ దివాకర, మార్కెట్ ఛైర్ పర్సన్ రేగ కల్యాణి తదితరులు ఉన్నారు.

## సవాళ్లను ఎదుర్కొంటూ సమర్థంగా పని చేయాలి: డీఎస్పీ



వెల్దండ గ్రామీణం: ఫిర్యాదుదారులకు, బాధితులకు పోలీసులు న్యాయం చేస్తారనే భరోసా కల్పించాలని డీఎస్పీ సైరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. వెల్దండ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఆయన పెండింగ్ కేసులు, నేరాల రికార్డులు, కేసుల నమోదు, పురోగతి, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల గురించి ఎస్సై కురుమూర్తిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన ఛేదించాలని ఆదేశించారు. ప్రజా భద్రతకు సంబంధించిన అంశాల్లో సవాళ్లను ఎదుర్కొంటూ సమర్థంగా పని చేయాలని సూచించారు. ఠాణాలకు న్యాయం కోసం వచ్చే ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించేలా పోలీసులు వ్యవహరించాలని డీఎస్పీ స్పష్టం చేశారు.

## 'సింగరేణి కార్మికుల పదవీ విరమణ వయో పరిమితిని పెంచాలి'

కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 30 : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వయో పరిమితిని 58 నుండి 61 సంవత్సరాలకు పెంచిన విషయం తెలిసిందే. అదే విధంగా సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం చేసిన వినతికి సానుకూలంగా స్పందించి సింగరేణి కార్మికుల వయో పరిమితిని 60 నుండి 61 సంవత్సరాలకు పెంచింది. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వయో పరిమితిని 61 నుండి 62 సంవత్సరాలకు పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నందున సింగరేణి కార్మికుల వయో పరిమితిని కూడా 61 నుండి 62 సంవత్సరాలకు పెంచాలని సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రస్తుతం కార్మికుల ఆరోగ్య స్థితి, జీవన ప్రమాణాలు మెరుగవడంతో వయో పరిమితి పెంపు వారికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా వయో పరిమితి 62 సంవత్సరాలకు పెంచిన విషయం ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ నిర్ణయం అమలుకు ప్రత్యేకంగా కోల్డ్ ఏరియాలో బాధ్యతలు నిర్వహిస్తున్న మంత్రులు, ఎంపీలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎస్సీ/ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ , అలాగే ఖమ్మం ఎంపీ రామ్ సహాయం రఘురాం రెడ్డి , పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ , మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ తమ మద్దతు అందించాలని కోరారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు బందెల విజయేందర్, చెరుపల్లి నాగరాజు, మొగిలిపాక రవికుమార్, తోట రవికుమార్, సలిగంటి తిరుపతి, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థను కాపాడుకుందాం కొరిమి రాజ్‌కుమార్


**కొత్తగూడెం ఏరియా పివికే-5 ఇంక్లైన్‌లో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ గేట్ మీటింగ్**

రామవరం: సింగరేణి సంస్థకు నూతన బొగ్గు బ్లాకులు తీసుకొచ్చి సింగరేణి మనుగడను కాపాడాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు, మంగళవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని పిసికే-5 ఇంక్లైన్‌లో పిట్ కార్యదర్శి హుమాయూన్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేసి ప్రతి కార్మికుడికి రూ.30 లక్షలు వడ్డీ లేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు, యాజమాన్యం మెడికల్ బోర్డు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. అదేవిధంగా సంస్థ ప్రవేట్ పరం కాకుండా కాపాడుకోవడానికి పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన నాలుగు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సమ్మెకు సైతం వెనకడబోమని స్పష్టం చేశారు, క్వాలిటీ బొగ్గు వచ్చే పీకే ఓసీ డీప్సైడ్ బ్లాక్ ను వేలంలో పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. కార్మికుల మారుపేర్ల సమస్య పరిష్కరించాలని, సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సోమవారం జరిగిన అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కార్మికుల సమస్యల పరిష్కారానికై మాట్లాడారన్నారు, సింగరేణి స్థితిగతులు, కార్మికుల సమస్యలపై ఎప్పుడూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని తెలిపారు.



## వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 30( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో కుత్బుల్లాపూర్ గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో, వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి గోదావరి హోమ్స్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో మాధవ రెడ్డి నాగేష్ రెడ్డి,మురళి,సతీష్,సంజీవ్ రెడ్డి,సతీష్ చక్రవర్తి,పాపయ్య, వీరారెడ్డి,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,శ్రీను ముదిరాజ్,సందీప్ గౌడ్,నాగదీప్ గౌడ్,శ్రవణ్,ప్రణయ్,ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.



## వార్డుల వారీగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):- రాష్ట్రంలోని మున్సిపాలిటీ లలో వార్డుల వారీగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలోని వార్డులలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం అందించిన ఓటర్ల జాబితాను టి ఈ పోల్ పోర్టల్ లో అందుబాటులో ఉంచడం జరిగిందని, అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు జాబితా ఉంటుందని, మున్సిపల్ కమిషనర్లు తమ వివరాలతో లాగిన్ తీసుకొని వారికి సంబంధించిన మున్సిపల్ ఓటర్లను వార్డుల వారి మ్యాపింగ్ చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ చేపట్టాలని, ఈ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే సంబంధిత నోడల్ అధికారి ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు,మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు బొకేలు.. శాలువాలు తేకుండా. నిరుపేద విద్యార్థులకు పనికి వచ్చే నోటుబుక్స్.. పెన్నులు..పెన్సిల్స్ ఇవ్వండి

**- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నా కోసం కలెక్టర్ కార్యాలయానికి వచ్చే వారు బొకేలు, పుష్ప గుచ్చాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ హనుమంత రావు పిలుపు నిచ్చారు.నూతన సంవత్సరం సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు బొకేలు,శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని,అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు,పెన్నులు,పెన్సిళ్లు, దుప్పట్లు ఇతర సామగ్రి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పేద పిల్లలకు విద్యా సామాగ్రి ఇవ్వడం ద్వారా పిల్లల చదువుకు ఉపయోగ పడుతాయని, చలి కాలం దుప్పట్లు అందిచడం వలన వారి ఆరోగ్యరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు.




## ప్రభుత్వ పాఠశాలలకు బల్లలు పంపిణీ

పాల్వంచ, డిసెంబర్ 30 : నవ భారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్, పాల్వంచ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల సౌకర్యార్థం డెస్క్ (బల్లలు) బెంచీలను డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ % డ% జడ్పీ సీఈఓ, భద్రాద్రి కొత్తగూడెం బి.నాగలక్ష్మి చేతుల మీద మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వివిధ ప్రభుత్వ పాఠశాలలకు నవ భారత్ ఎనర్జీ అధించిన సహకారాల గురించి ప్రస్థావించారు. పలు ప్రభుత్వ పాఠశాలలకు సైన్స్ ప్రయోగ శాలలు, ప్రయోగ పరికరాలు అందించినట్లు తెలిపారు. అలాగే విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాటానికి నైపుణ్యం గల ఉపాధ్యాయులను నియమించడం సంతోషదాయకం అన్నారు.

అలాగే విద్యార్థులకు ఉచిత ట్యూషన్ ఏర్పాటుతో పాటు 39 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరుగుదోడ్లు లేక ఇబ్బంది పడుతుంటే వారికి వాష్‌రూమ్స్, హ్యాండ్‌వాష్ సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. నవ లిమిటెడ్ జనరల్ మేనేజర్ సి.ఎస్. ఆర్, ఎం. జి. ఎం ప్రసాద్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో నవ లిమిటెడ్ చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. ప్రభుత్వ పాఠశాలలకు 4,500 బల్లలను అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీరామ్మూర్తి, నవ భారత్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.వి.కే.ప్రసాద్, నవ భారత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.జ్యోతి, రాజేశ్వరరావు, రాజేశ్ పాల్గొన్నారు.

# గుండెపోటుతో సీనియర్ జర్నలిస్టు లక్ష్మణరావు కన్నుమూత

**- టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జర్నలిస్ట్ సభ్యుల సంతాపం**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- సీనియర్ జర్నలిస్టు, 'మఫసిల్ స్పెషలిస్టు'గా పేరుగాంచిన టీకే లక్ష్మణరావు (70) ఇక లేరు. తెలుగు పత్రికా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన అధ్యాయాన్ని రాసుకున్న లక్ష్మణరావు కొంతకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణం పట్ల జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశాయి. 1954లో తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడులో లక్ష్మణరావు జన్మించారు. తండ్రి తెంపల్లి ఆంజనేయులు. గ్రేడ్ వన్ తెలుగు పండితులు. తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో ఇంటర్మీడియేట్, కాకినాడలో బీఏ చదివారు. పి.హెచ్.డి చేశారు. రాజకీయాలంటే విపరీతమైన ఇష్టం వల్ల రోజూ న్యూస్ పేపర్ చదివే అలవాటు ఉండేది. ఆ క్రమంలో 'ఉదయం' పత్రికలో అవకాశం రావడంతో ఊహించని కల నిజమైపోయింది. 1984లో ప్రముఖ ఎడిటర్ ఏబీకే ప్రసాద్ సారథ్యంలో 'ఉదయం' పత్రికలో ట్రైనీ సబ్ ఎడిటర్ గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. సుమారు 38 ఏళ్ల సుదీర్ఘ కెరీర్లో ఉదయం, ఆంధ్రభూమి, వార్త, సాక్షి వంటి ప్రధాన దినపత్రికల్లో వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారు. ఆయనకు సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి ప్రేరణ. వృత్తి జీవితంలో ఎన్నో ఎదురుదెబ్బలు తిన్నారు. మొత్తానికి నిలదొక్కుకుని ఉన్నత పదవులు పొందుతూ మెయిన్ స్ట్రీమ్ పత్రికల్లో 38 ఏళ్ల ప్రస్థానం సాగించారు. 'సాక్షి'లో అసిస్టెంట్ ఎడిటర్ గా రిటైరయ్యి గత పదేళ్లుగా విశ్రాంత జీవితం గడుపుతున్నారు.గ్రామీణ విలేకరుల పక్షపాతిగా ఆయనకు పేరుంది. పత్రికా వ్యవస్థకు గ్రామీణ విలేకరులే పునాదిరాళ్లని బలంగా నమ్మే ఆయన, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ 'మఫసిల్ ఎడిటర్'గా ఎంతో గుర్తింపు పొందారు. "వార్త అబద్ధపు పొగడ్తలతో ఉండకూడదు.. వాస్తవానికి దగ్గరగా ఉండాలి.. ఎవరినీ నొప్పించకూడదు" అనే సూత్రాన్ని ఆయన త్రికరణ శుద్ధిగా పాటించారు. భాషలో పరుష పదజాలం పెరుగుతున్న నేటి జర్నలిజం పోకడల పట్ల ఆయన ఎప్పుడూ ఆందోళన వ్యక్తం చేసేవారు.గ్రామీణ విలేఖరులు తెచ్చే వార్తలకు అద్భుతమైన శీర్షికలు పెట్టి ఎందరెందర్నో కదిలించారు. లక్ష్మణ రావుకు భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. లక్ష్మణరావు అంత్యక్రియలు బుధవారం (డిసెంబర్ 31) గోపన్నపల్లిలోని జర్నలిస్టు కాలనీలో జరగనున్నాయి.

### టీడబ్ల్యూజేఎఫ్ సంతాపం

సీనియర్ జర్నలిస్టు టీకే లక్ష్మణ రావు మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సంతాపం ప్రకటించింది. మూడున్నర దశాబ్దాలకు పైగా వివిధ ప్రముఖ పత్రికల్లో పని చేసిన లక్ష్మణ రావు పత్రికా రంగానికి, జర్నలిస్టులకు అందించిన సేవలు మరువలేనివని ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య పేర్కొన్నారు.తెలుగు పత్రికా రంగం ఒక గొప్ప మార్గదర్శిని కోల్పోయిందని ఆయన కొనియాడుతూ,లక్ష్మణరావు కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

# భద్రాద్రిలో వైకుంఠ ద్వార దర్శన మహోత్సవం

## ఉత్తర ద్వార దర్శనంతో తరించిన భక్తజనం

## వైకుంఠ రాముడిగా అనుగ్రహించిన భద్రాద్రి రామయ్య



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 30 : దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు ఆధ్యాత్మిక వైభవోపేతంగా, భక్తుల హృదయాలను ఉప్పొంగించేలా ఘనంగా నిర్వహించబడ్డాయి. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చి అనుగ్రహించారు. వైకుంఠ రాముడిగా అలంకరించబడిన స్వామివారి దివ్య దర్శనంతో భక్తులు పరవశించి, శ్రీ రామ జయ రామ జయ జయ రామ అనే జయజయధ్వానాలతో భద్రాద్రి క్షేత్రం మారుమోగింది.

ఉత్తర ద్వార దర్శనాన్ని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీవీఐపీ, వీఐపీ సెక్టార్లతో పాటు సాధారణ భక్తుల కోసం ఏర్పాటు చేసిన వివిధ సెక్టార్లలో భక్తులు శాంతియుతంగా వేడుకలను తిలకించారు. వేదపండితులు, స్థానాచార్యులు ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించగా, అర్చకులు 108 ఒత్తులతో మహా హారతి నిర్వహించారు. అనంతరం ఉత్తర ద్వారా దర్శనం అనంతరం ఉత్సవ మూర్తులను మాడ వీధుల్లో భక్తిశ్రద్ధల మధ్య ఊరేగించారు.

ఈ సందర్భంగా స్వామివారు గరుడ వాహనరూపుడిగా శ్రీమహావిష్ణువు అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు విశేష ఆరాధనలు, శ్రీరామ పదాక్షరీ మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చన, చతుర్వేద పఠనం, గరుడ ప్రబంధాలు, ఇతిహాస పఠనం, శరణాగతి గజ్జగరుడ దండం, భక్తరామదాసు రచించిన దాశరథి శతక పఠనం నిర్వహించారు. వైకుంఠ రాముడికి అష్టోత్తర శత హారతిని భక్తిశ్రద్ధలతో సమర్పించారు. భక్తరామదాసు కాలం నుంచీ కొనసాగుతున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్ మూలవిరాట్టులకు స్నపన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనం అనంతరం వైకుంఠరాముడు తిరువీధి సేవకు బయలుదేరారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్, నమ్మాళ్వార్, మరో వాహనంపై అండాళ్ అమ్మవారు, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి, గజవాహనంపై సీతమ్మవారు, గరుడ వాహనంపై శ్రీ సీతారామచంద్రమూర్తుల తిరువీధి సేవ మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేద మంత్రోచ్చారణల మధ్య శోభాయమానంగా సాగింది. రాపత్తు ఉత్సవాలతో వేడుకలు మరింత వైభవాన్ని సంతరించుకున్నాయి.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ, ప్రతి సెక్టార్‌లో ఏర్పాట్ల పర్యవేక్షణకు జిల్లా అధికారులు, లైజన్ అధికారులను నియమించారు. బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ వేడుకకు భద్రాచలం, శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐ టి డి ఏ పి ఓ రాహుల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఏఎస్పీ విక్రాంత్ సింగ్, దేవస్థానం ఈఓ దామోదర్ రావు, భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ దొర తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు.



## ఉపాధి హామీ పథకం ప్రారంభం

### మేదపల్లి సర్పంచ్ అరుణ

ఝరాసంగం డిసెంబర్ 30 (వాయిస్ టుడే): ఝరాసంగం మండల కేంద్రంలోని మేదపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ అరుణ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలోని ప్రతి కుటుంబం పనులను సద్వినియోగం చేసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, పథకం ప్రయోజనాలను గ్రామస్తులు పూర్తిగా పొందాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కాంచన, కాంగ్రెస్ యువ నాయకులు అభిలాష్ రెడ్డి, లక్ష్మణ్, అశోక్, శకర్, అలాగే వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### డిసిసి అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కార్యవర్గం

క్యాతనపల్లి, డిసెంబర్ 30 (వాయిస్ టుడే) : మంగళవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా పోలం సత్యనారాయణ, ఉపాధ్యక్షుడుగా గాంధారి చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు అనిల్ కుమార్, కోశాధికారి రాములు, ప్రచార కార్యదర్శిగా ఎర్రబెల్లి రాజేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంలో, కొత్తగా ఎన్నికైన డిసిసి అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు కొత్త కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామపంచాయతీ తనిఖీ చేసిన వీర బుచ్చయ్య



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా డిసెంబర్–30 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం ఐత్రాజ్ పల్లి గ్రామ పంచాయతీనీ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, ఈ సందర్భంగా గ్రామపంచాయతీ లోని శానిటేషన్, ఇంటి పన్ను వంద శాతం వసూలు చేయాలని, రికార్డ్ వెరిఫికేషన్ చేసి తగు సూచనలు చేశారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది, అధికారులకు ఘనంగా సన్మానం చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సమ్మిరెడ్డి, ఐతరాజ్ పల్లి గ్రామ సర్పంచ్, దీకొండ భూమేష్ ఐత్రాజ్ పల్లి సెక్రెటరీ భాస్కర్ రెడ్డి, దుబ్బపల్లి సెక్రటరీ ప్రత్యూష, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా డిసెంబర్–30 వాయిస్ టుడే: ముక్కోటి ఏకాదశి వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని, సుల్తానాబాద్ మండలం మంచరామి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన, సర్పంచ్ ఉప్పు లక్ష్మి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి మాట్లాడుతూ, పవిత్ర పర్వదినాన ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం, విష్ణుమూర్తి ఆరాధన చేయడం విశేష పుణ్యఫలాన్ని ఇస్తుందన్నారు. ముక్కోటి ఏకాదశి స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరికీ శాంతి, సుఖసమృద్ధులు కలగాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలందరికీ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. దేవాలయంలో భక్తుల సందడి నెలకొని, ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులు అర్చన చేసి తీర్థ ప్రసాదాలు అర్చకులు అందించారు. అనంతరం సర్పంచ్ దంపతులను అర్చకులు ఆశీర్వదించి శాలువాతో సన్మానం చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# విజేతగా నిలిచిన సాగర్ సూపర్ కింగ్స్

## గంగపుత్ర జట్టుకు రెండో బహుమతి

## వైభవంగా ముగిసిన మత్స్యకారుల క్రికెట్ టోర్నమెంట్

## ఐక్యతకు నిదర్శనం ఈ క్రికెట్ పోటీలు: అధ్యక్షుడు రమణ



నాగార్జున సాగర్ డిసెంబర్ 30 వాయిస్ టుడే ప్రతినిధి : అత్యంత వైభవంగా సాగిన క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం నాటితో ఘనంగా ముగిసింది ఈ నెల 26న ప్రారంభమైన ఈ క్రీడా సంబరాలు మత్స్యకార యువతలో నూతనోత్సాహాన్ని నింపాయి,నేడు జరిగిన హోరాహోరీ ఫైనల్ పోరులో సాగర్ సూపర్ కింగ్స్ జట్టు ఘనవిజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది,పోటీల ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవంలో మత్స్యకార సంఘం అధ్యక్షుడు రమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విజేతలకు సంఘం నాయకులతో కలిసి బహుమతులు అందజేశారు,మొదట విజేతగా అద్భుత ప్రదర్శన చేసిన సాగర్ సూపర్ కింగ్స్ జట్టు కెప్టెన్ శివాజీ కి రూ. 50,000 నగదు చెక్కు,ట్రోఫీని అందజేశారు. ద్వితీయ విజేత గ నిలిచిన గంగపుత్ర జట్టు కెప్టెన్ శ్రీను కి రూ. 30,000 నగదు ట్రోఫీని బహుమతిని ప్రదానం చేశారు,అలాగే క్రికెట్ టోర్నమెంట్ పూర్తిస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రామకృష్ణ కు ట్రోఫీ,మెడల్ ను అందజేశారు.

సెమీ ఫైనల్లో తన ఉత్తమ క్రీడ ప్రదర్శన కల్పించిన విజయ్ కు ట్రోఫీ మెడల్ ను అందజేశారు,ఈ సందర్భంగా అధ్యక్షుడు రమణ మాట్లాడుతూ 26 నుంచి 30 వరకు ఐదు రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్ మత్స్యకార సోదరుల మధ్య ఐక్యతను, క్రీడా స్ఫూర్తిని చాటిందని కొనియాడారు. వృత్తిపరమైన ఒత్తిడిని మర్చిపోయి యువత పాలుపంచుకోవడం సంతోషదాయకమని,భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు,గెలుపోటముల కంటే, స్నేహపూర్వక వాతావరణంలో పోటీ పడటం ముఖ్యమని ఆయన క్రీడాకారులను అభినందించారు,చివరి రోజు కావడంతో మైదానం మత్స్యకార కుటుంబాలతో అభిమానులతో కిక్కిరిసిపోయింది. ఫైనల్ మ్యాచ్‌లో ప్రతి ఓవర్‌కు,ప్రతి ఫోర్‌కు ప్రేక్షకులు కేరింతలు కొడుతూ ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. టోర్నమెంట్ విజయవంతం కావడానికి సహకరించిన వాలంటీర్లకు,నిర్వాహకులకు టోర్నమెంట్ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## నూతన సర్పంచ్ అభినందన సభలో మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇంచార్జి డాక్టర్ ఏ. చంద్రశేఖర్

ఝరాసంగం డిసెంబర్ 30 (వాయిస్ టుడే): మొగుడంపల్లి మండల కేంద్రమైనన పరిధిలోని గౌసాబాద్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అనుసుజ నందపకు అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు, జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఏ. చంద్రశేఖర్. హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనుసుజ నందపతో పాటు వార్డు సభ్యులను డాక్టర్ ఏ చంద్రశేఖర్ శాలువాలు కప్పి సన్మానించారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. గౌసాబాద్ గ్రామ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం సర్పంచ్. వార్డు సభ్యులు మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇంచార్జి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో , వివిధ మండలాల అధ్యక్షులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## వైభవంగా నాగరేశ్వర స్వామి దేవాలయంలో వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

మక్తల్ డిసెంబర్ 30 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ పట్టణంలో వెలసిన శ్రీ శ్రీ నాగరేశ్వరస్వామి దేవాలయం నందు వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఉదయం నుండి భక్తులు ఆలయానికి విచ్చేసి తమ కోరికలు కోరుకుని ఆ వెంకటేశ్వర స్వామి అవతారంలో ఉన్న జనార్ధన స్వామిని దర్శించుకుని పునీతులయ్యారు. కొన్ని సంవత్సరాల పురాతన ఆలయంలో ఉత్తర ద్వారం గుండా స్వామిని దర్శించుకుని తమ కోరికలను నెరవేర్చాలంటూ స్వామిని వేడుకంటూన్నారు. మక్తల్ పట్టణ మరియు పరిసర గ్రామాల నుండి కూడా భక్తులు తండోపట్నాలుగా విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరిస్తున్నారు. ఈ దేవాలయం నందు ప్రతి సోమవారం భక్తి భజనలతో పల్లకి సేవ నిర్వహిస్తున్నారు. ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.



## వైభవంగా నారాయణ హోమం

ఝరాసంగం డిసెంబర్ 30 (వాయిస్ టుడే): సంగారెడ్డి జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందుతున్న బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా యజ్ఞశాలలో శ్రీ నారాయణ హోమం వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, గోపూజ, జ్యోతిర్లింగాలకు మహా రుద్రాభిషేకం, మహా మంగళహారతి అనంతరం యాగశాలలో ప్రవేశించారు. నారాయణ హోమం ఉదయం 11:15 నిమిషాలకు ప్రారంభమై మధ్యాహ్నం 1:20 నిమిషాలకు వేద మంత్రాల నడుమ నారాయణ హోమ పూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, మాతృశ్రీ అనసూయ మాత, సిద్ధేశ్వరనందగిరి, ఆనంద గిరి మాత, నందిని గిరి పాల్గొనగా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు యజ్ఞానికి హాజరై స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.

## నూతన సంవత్సరానికి ప్రశాంత వాతావరణంలో సుస్వాగతం పలుకుదాం



### సబ్ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ పాటిల్

ఝరాసంగం, డిసెంబర్ 30 (వాయిస్ టుడే ): నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో యువత జాగ్రత్తగా, బాధ్యతతో ప్రవర్తించాలని ఝరాసంగం సబ్ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ పాటిల్ సూచించారు. కుటుంబ సభ్యుల, బంధుమిత్రుల సమక్షంలో ప్రశాంత వాతావరణంలో కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టంచేశారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులనే బాధ్యులుగా భావించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతన సంవత్సరం వేడుకల సమయంలో ఝరాసంగం మండల పరిధిలో పెట్రోలింగ్ ముమ్మరం చేయనున్నామని, నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. వేడుకల పేరుతో యువత తమ బంగారు భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకోకూడదని సూచించారు.

## నూతన సంవత్సర వేడుకల పేరుతో ఇష్టా రీతిగా వ్యవహరిస్తే కఠిన చర్యలు



### ఎస్సై కృష్ణయ్య హెచ్చరిక

మాడుగుల పల్లి డిసెంబర్ 30 (వాయిస్ టుడే): నూతన సంవత్సర వేడుకలు పేరుతో యువత తమ ఇష్టానుసారంగా మద్యం సేవించి రోడ్ల వెంబడి హారన్ సౌండ్లతో ప్రజలను ఇబ్బంది పెట్టినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకొని అవసరమైతే జైలు శిక్ష వేయడానికి వెనుకాడేది లేదని మాడుగులపల్లి ఎస్ఐ కృష్ణయ్య హెచ్చరించారు మంగళవారం స్థానికంగా ఎస్ఐ విలేకరుల తో మాట్లాడుతూ నూతన సంవత్సర సందర్భంగా యువత గాని మరెవరైనా గాని మద్యం సేవించి వీధులలో తిరుగుతూ వివిధ గ్రామాల ప్రజలను ఇబ్బందులకు గురి చేసినట్లయితే 100 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు అని సందర్భంగా తెలిపారు. వేడుకల పేరుతో రోడ్ల వెంబడి కేకులు కట్ చేయడం గానీ సంబరాలు జరుపుకోవడం గానీ చేయరాదని అది చట్టరీత్యా నేరమన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం 31 డిసెంబరు 2025

## పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్



కరీంనగర్ డిసెంబర్ 30(వాయిస్ టుడే)బీతెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టా.ప్రా.) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని సుందరయ్య విజ్ఞాన భవన్‌లో ఆరవ రాష్ట్ర మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్,గౌరవ అధ్యక్షుడు కట్టా నాగభూషణాచారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో టా.ప్రా. సంఘం రాష్ట్ర స్థాయిలో అగ్రగామిగా నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపులో తాత్సారం చేయడం వల్ల పలువురు పెన్షనర్లు సకాలంలో తమ హక్కులు పొందలేక తీవ్ర మానసిక వేదనకు గురవుతూ, మరణాలకు కూడా కారణమవుతున్న పరిస్థితి దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వ పనితీరే కారణమని తీవ్రంగా విమర్శించారు. 2024 మార్చి నుంచి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఏ విధమైన ఆలస్యం లేకుండా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లు మనోవేదనకు గురి కాకుండా ఆత్మస్థైర్యంతో జీవించేలా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.అలాగే జూలై 2023 నుంచి నూతన పీఆర్‌సీని అమలు చేసి,పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ మహాసభల్లో కరీంనగర్ జిల్లా నుంచి టా.ప్రా. సంఘ నాయకులు పెద్దపేట రమేష్,భారత ప్రభాకర్, చీకట్ల సమ్మయ్య,మండల వీరస్వామి,గరిగె చంద్రయ్య,కే. రామచంద్రం,బి. ఉమాదేవి పాల్గొన్నారు.

## ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇద్దరి రక్తదానం





కరీంనగర్,డిసెంబర్ 30(వాయిస్ టుడే): జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆపదలో రక్తం అవసరం కాగా ఆదుకున్నట్లు ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాపోలు గోపి కృష్ణ తెలిపారు. కరీంనగర్ లోని మెడికవర్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వ్యక్తికి (35) ఆపరేషన్ నిమిత్తం ఆపదలో “బి” పాజిటివ్ రక్తం అవసరం కాగా సంస్థ సభ్యులు బి .రాకేష్, ఎండి .వాహబ్ రక్తదానంతో ఆదుకున్నారు.ఈ సందర్భంగా రక్తదాతలను ఆసరా ఫౌండేషన్ అధ్యక్షులు మరియు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపి కృష్ణ, సభ్యులు ఎ. మహేందర్,బి.మహేశ్, జి.తిరుపతి, ఎం. రవి చందర్ ,ఎస్. నిఖిల్ అభినందించారు.



## రైతుల కోసం వేసిన రోడ్డుపై కాంగ్రెస్ నేత కొలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు, దుష్ప్రచారం

**వాస్తవాలను జిల్లా అధికారులకు తెలియజేశాం.తప్పుడు ఫిర్యాదును అనిల్ వెంటనే వెనక్కి తీసుకోవాలి.**

### డిఆర్వోకు వినతి పత్రం సమర్పించిన నగునూరు రైతులు

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 30 (వాయిస్ టుడే):నగునూరు గ్రామంలో రైతుల రవాణా,రాకపోకల అవసరాల కోసం రోడ్డును నిర్మించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు స్థానిక రైతులందరూ కలసి వినతి పత్రం సమర్పిస్తే,ఈజీఎస్ ద్వారా రోడ్డు నిర్మాణం చేయించారని, రైతులకు ఉపయోగపడే రహదారి విషయంలో కాంగ్రెస్ నేత కొలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు చేసి,దుష్ప్రచారం చేయడం సరికాదని,అనిల్ చేసిన అసత్య ఫిర్యాదును వెంటనే వెనక్కి తీసుకోవాలని నగునూరు రైతులు డిమాండ్ చేశారు.మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ పై ఆరోపణలు చేసి, ప్రజావాణిలో కోలగని అనిల్ తప్పుడు ఫిర్యాదు చేశారని నగునూరు రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులకు వాస్తవ విషయాన్ని వివరించి,అనిల్ ప్రజావాణిలో తప్పుడు ఫిర్యాదు చేశారని జిల్లా రెవెన్యూ అధికారికి లిఖితపూర్వకంగా వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు పెంచాల సీతారామరాజు, శ్రీనివాసరావు, పురుషోత్తం మల్లేశం,వేల్పుల శ్రీనివాస్, దాసరి భూపతి,మూల కృష్ణ రెడ్డి,యాస్వాడ జగదీష్,ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, తిరుపతి గౌడ్, పూదారి రమేష్,మురహరి రావు,అలుస సత్యం,రవి, మల్లయ్య పాల్గొన్నారు.



## జనవరి 2న గోపా ఆధ్వర్యంలో గౌడ సర్పంచులకు సన్మానం

తొర్రూరు, డిసెంబర్ 30 వాయిస్ టుడే : తాజాగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా గెలిచిన గౌడ సర్పంచ్లకు గోపా మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనవరి 2వ తారీకు శుక్రవారం రోజు శాలువాలతో సన్మానించడం జరుగుతుందని గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్, తొర్రూరు డివిజన్ అధ్యక్షులు తాళ్ల పెల్లి రమేష్ గౌడ్ లు తెలిపారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో వారు సంయుక్తంగా మాట్లాడుతూ మండలంలోని వెలికట్ట శివారులో ఉన్న వికాస్ హైస్కూల్ లో సాయంత్రం 4 గంటలకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమానికి గోపా సభ్యులు,గౌడ సంఘ నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ పిజిఏ అధ్యక్షులు చీకటి అశోక్ గౌడ్, సంఘ సలహాదారులు కోటగిరి కుమార్ గౌడ్,దేశగాని కుమార్ గౌడ్, ట్రెజరర్ శోభన్ బాబు గౌడ్ పాల్గొన్నారు.

# ఐక్యతతోనే ఓసీల సమస్యల పరిష్కారం సాధ్యం

## ఓసీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి



తొర్రూరు, డిసెంబర్ 30 వాయిస్ టుడే : ఐక్యతతోనే ఓసీల సమస్యలు పరిష్కారమవుతాయని ఓసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి అన్నారు.ఓసి జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో 2026 జనవరి 11న హనుమకొండ ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించే ఓసీల సింహ గర్జన భారీ బహిరంగ సభ పోస్టర్లను మంగళవారం డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం ఓసి జేఏసీ నాయకుడు ముద్దం విక్రమ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు జయపాల్ రెడ్డి మాట్లాడారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రవర్ణ పేదల సంక్షేమానికి పాటుపడాలని కోరారు. విద్యా, ఉద్యోగ అవకాశాల్లో ఓసీలకు ఎస్సీ, ఎస్టీ, బీసీల మాదిరి ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. ఓపెన్ కేటగిరిలో అన్ని సామాజిక వర్గాలు పోటీ పడడం వల్ల ఓసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. సామాజిక వివక్షత అంతమొందుతుందని, ప్రస్తుతం ఆర్థిక వివక్షత కొనసాగు తుందన్నారు. ఆర్థిక వెనకబాటు కోణంలో రిజర్వేషన్ ఫలాలు అందించాలన్నారు. సామాజిక భద్రత కోసమే ఓసీల పోరాటమని, ఓసీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. జాతీయస్థాయిలో ఓసీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.ఓసి, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని ఐదు సంవత్సరాల కాల పరిమితి కలిగి ఉండాలన్నారు.విద్యా ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలని, బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుండి 70 మార్కులకు తగ్గించాలన్నారు. ఓసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. ఓసీల బలం ప్రభుత్వాలకు తెలియజేయడం కోసమే బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని, ఈ సభకు పెద్ద సంఖ్యలో ఓసీలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓసి జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ శ్రీనివాసరావు, రాష్ట్ర కోశాధికారి నడిపెల్లి వెంకటేశ్వరరావు,రాష్ట్ర నాయకులు చిలుపూరి ప్రతాప్ రెడ్డి, తొర్రూరు ఓసి జేఏసీ సభ్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డి,పొద్దుటూరి గౌరీ శంకర్,అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, మచ్చ సురేష్, ఎన్నమనేని శ్రీనివాస్, కందాడి అచ్చిరెడ్డి, కేతిరెడ్డి నరేష్ రెడ్డి, రేవూరి వెంకన్న, ఉపేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, తమ్మెర విశ్వేశ్వర రావు, కందాడి అశోక్ రెడ్డి, తమ్మెర వీరభద్రరావు, తమ్మెర లక్ష్మీనరసింహారావు, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి,సామ రామ్మూర్తి, మోహన్ రెడ్డి, సదాశివరావు, ఇమ్మడి రాంబాబు,చౌడవరపు రాము తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూరు టీచర్స్ క్లబ్ కు అవార్డుల పంట

### బెస్ట్ క్లబ్ ప్రెసిడెంట్ అవార్డు అందుకున్న టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు సురేష్

తొర్రూరు, డిసెంబర్ 30 వాయిస్ టుడే : లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320 ఎఫ్ ఆధ్వర్యంలో శాయంపేట లయన్స్ భవనంలో బెస్ట్ అవార్డులను అందజేశారు.ఈ అవార్డ్స్ నైట్స్ లో భాగంగా 2024-25 సంవత్సరంలో చింతల సురేష్ టీచర్స్ క్లబ్ అధ్యక్షులుగా పనిచేసిన కాలంలో చేసిన వివిధ సేవా కార్యక్రమాలకు బెస్ట్ క్లబ్ ప్రెసిడెంట్ అవార్డు స్వీకరించారు. ఈ అవార్డును చింతల సురేష్ కుందూరు వెంకట్ రెడ్డి డిస్ట్రిక్ట్ గవర్నర్ (2024 బి25), ప్రస్తుత గవర్నర్ చంద్రశేఖర ఆర్య,ఎఫ్ విడి జి నరహరి సుధాకర్ రెడ్డి, ఎస్ వి డి జి పుట్ట హరికిషన్ రెడ్డి, పి డి జి లు కుందూరు రాజేందర్ రెడ్డి, తమ్మెర లక్ష్మీ నరసింహారావు పలువురు జిల్లా లయన్స్ నాయకుల చేతుల మీదుగా చింతల సురేష్ అవార్డును అందుకున్నారు. తొర్రూరు టీచర్స్ క్లబ్ కు బెస్ట్ గ్లోబల్ సర్వీస్ ఆక్టివిటీ అవార్డు,డిస్టిక్ బెస్ట్ రూరల్ క్లబ్ బ్యానర్ అవార్డును పలువురు లయన్స్ జిల్లా నాయకుల చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా డిస్టిక్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య,కుందూరు వెంకట్ రెడ్డి(2024-25) డిస్ట్రిక్ట్ గవర్నర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో తొర్రూరు టీచర్స్ లయన్స్ క్లబ్ సభ్యులు వివిధ రకాల సేవా కార్యక్రమాలతో పాటు అవగాహన సదస్సులు, డయాబెటిక్,హెల్త్ క్యాంపులు,ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన సామాగ్రి,అవసరార్థులను ఆదుకుని,వరద ముంపు బాధితులకు ఆహార పొట్లాలు అందించి ప్రభుత్వ పాఠశాలలో చదివే బాల బాలికలకు సైకిళ్ళు, స్టడీ మెటీరియల్స్ పంపిణీలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలను చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా లయన్ లీడర్స్ హబీబ్, తుమ్మాటి వెంకట్ రెడ్డి,పాలడుగు కిరణ్ కుమార్, రేగురి వెంకన్న, వి.శారద,దామెర సరేష్, చిదిరాల నవీన్ కుమార్, నాగవాణి,టీచర్స్ క్లబ్ ప్రస్తుత అధ్యక్షులు ఎద్దు వెంకన్న, కోశాధికారి తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ప్రతిభా పరీక్షలో న్యూ లక్ష్మీపురం విద్యార్థిని సాత్విక ప్రతిభ



ముదిగొండ, డిసెంబర్ 30 (వాయిస్ టుడే) : మన సంస్కృతి సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి ప్రతిభా పరీక్షల్లో ఖమ్మం జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన బట్టు సాత్విక తండ్రి బసవయ్య జిల్లాలోనే తన ప్రత్యేకతను చాటుకుంది. స్థానిక పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బట్టు సాత్విక సాధించిన ఈ ఘనతకు గుర్తింపుగా, మండల విద్యాశాఖ అధికారి రమణయ్య సాత్విక కు సర్టిఫికెట్ మరియు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, సాత్విక తన ప్రతిభతో న్యూ లక్ష్మీపురం గ్రామానికి మరియు పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిందని కొనియాడారు. విద్యార్థిని ఈ స్థాయికి చేర్చడంలో కీలక పాత్ర పోషించిన తెలుగు ఉపాధ్యాయుడిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మళ్ల లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని తల్లిదండ్రులు మరియు తోటి విద్యార్థులు పాల్గొని సాత్వికకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## షేక్ భాష (షరీఫ్), షేక్ బాషా లకు నియామక పత్రాలు అందజేత

విజయవాడ రూరల్, వాయిస్ టుడే, డిసెంబర్ 30: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక మెయిన్ రోడ్ లో గల ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర కార్యాలయంలో పెనమలూరు నియోజకవర్గం,సెంట్రల్ నియోజకవర్గానికి చెందిన షేక్ భాష (షరీఫ్), భాష లతో కలసి మాట్లాడి కమిటీ చేస్తున్న సేవా కార్యక్రమాలను వారికి వివరించడం జరిగింది కమిటీ ద్వారా మంచి కార్యక్రమాలు చేస్తున్నారని మీరు చేసే ఈ సేవా కార్యక్రమాలలో మేము కూడా భాగస్వాములు అవుతామని కమిటీలో జాయిన్ అవ్వడం జరిగింది జాయిన్ అయినవారికి ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా గారు వారికి కమిటీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది అనంతరం సేవా భావం కలిగిన ఈ ఇద్దరు వ్యక్తులను ఆజాద్ ముస్లిం కమిటీ విజయవాడ నగర ఉపాధ్యక్షులు గా షేక్ బాషా(షరీఫ్), పెనమలూరు నియోజకవర్గం యూత్ అధ్యక్షుడిగా షేక్ బాషా లను నియమిస్తూ నియామక పత్రాలు ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా గారు అందజేశారు.

ఈ సందర్భంగా ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ సేవా భావం కలిగిన మంచి వ్యక్తులు మా కమిటీలో జాయిన్ అవి బాధ్యతలు తీసుకున్న షేక్ బాషా (షరీఫ్) , షేక్ బాషా లకు శుభాకాంక్షలు తెలిపారు వీరి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో యూత్ కమిటీని బలోపేతం చేసే దిశగా పనిచేయాలని వారిని కోరారు ఒక్కొక్క నియోజకవర్గం ఒక్కొక్క నెల సేవా కార్యక్రమంలో భాగంగా 50వ నెల సేవా కార్యక్రమం 8వ వార్షికోత్సవం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక ప్రాంతం రాధానగర్ దగ్గర ఉన్న కళ్యాణ మండపంలో ఆదివారం అనగా 18/01/2026 ఉదయం 10 గంటలకు సేవా కార్యక్రమం, వార్షికోత్సవం సందర్భంగా 150 మందికి దుప్పట్లు 500 మందికి అన్నదానం చేయటం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు అందరు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వార్షికోత్సవాన్ని సేవా కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాను అలాగే సేవా భావం కలిగిన మైనార్టీ పెద్దలు సోదరీమణులు యువత అందరూ కూడా ఆజాద్ ముస్లిం కమిటీ ఏపీలో జాయిన్ అవ్వాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా సాజిద్ అలీ, రాష్ట్ర అధికార ప్రతినిధి సిలార్ బేగ్ , ఆజాద్ ముస్లిం కమిటీ సెంట్రల్ యూత్ అధ్యక్షులు మొహమ్మద్ సూరజ్ బాషా ఇతర కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు

## మెగా వైద్య శిబిరం విజయవంతం



మాడ్గులపల్లి, డిసెంబర్ 30 (వాయిస్ టుడే): మాడుగుల పల్లి మండలంలోని ధర్మపురం గ్రామంలో కీర్తిశేషులు శ్రీమతి కొండేటి ముత్తమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయంతంగా కొనసాగింది. మదర్ థెరిసా ఎడ్యుకేషన్ సొసైటీ దీప్తి గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇన్స్టిట్యూటేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శరత్ చంద్ర పవార్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి బాగోగులను చూసుకోవడమే కాకుండా వారి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి మెగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు.ఆరోగ్య శిబిరానికి వచ్చినటువంటి వివిధ గ్రామాల ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం పట్ల నిర్వాహకులైన ఫౌండేషన్ చైర్మన్ పీసీసీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య చేస్తున్న సేవలను వారు ఈ సందర్భంగా అభినందించారు. వైద్యశిబిరానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ ఆరోగ్య పరిక్షలు బిపి షుగర్ ఏంటి స్కోప్ తదితర వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రోగులకు అవసరమైన మందులు కళ్లద్దాలు తదితర వైద్య సామాగ్రిని ఉచితంగా అందజేశారు. అనంతరం వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్ లను, వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత, డాక్టర్లు కొండేటి సౌమ్యశ్రీ ప్రమోద్ కుమార్,డా:కే. దీప్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, స్థానిక సర్పంచ్ కొత్త దశరథ, సైదిరెడ్డి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు రాజకీయ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమన్వయంతో సౌకర్యాలు కల్పించాలి

## వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జాతర చైర్ పర్సన్ ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.

### వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం




వేములవాడ, (వాయిస్ టుడే) డిసెంబర్ 30 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మహా శివరాత్రి జాతర కు వచ్చే భక్తుల కు అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్, జాతర చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర నిర్వహించనున్న నేపథ్యం లో వేముల వాడ లోని భీమేశ్వర సదన్ ఆవరణ లో వివిధ శాఖల అధికారులతో జాతర సమన్వయ సమావేశాన్ని మంగళవారం జాతర ఛైర్మన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అద్యక్షతన నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్, ఎస్పీ మహేష్ బీ గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజర య్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్, జాతర ఛైర్మన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. భక్తులు భీమే శ్వర ఆలయంలో స్వామి వారి దర్శనా న్ని వేగంగా, సౌకర్యంగా చేసుకునేలా ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని వివరించారు. వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి శ్రీ ఆలయం దాకా, వేములవాడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే రోడ్లలో మరమ్మత్తులు, నిర్మాణాలు పక్కా ప్రణాళిక పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్ లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. తిప్పాపూర్ ఆర్ టీ సీ బస్ స్టాండ్ లో తాగు నీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి దానికి ఒక అధికారిని నియమించాలని ఆదేశించారు. పారిశుధ్య పనుల నిర్వహణ వేములవాడ మున్సిపల్, జిల్లా పంచాయతి అధికారి సంయుక్తంగా యాక్షన్ ప్లాన్ సిద్దం చేయాలని, ఎక్కడా ఇబ్బంది రాకూడదని స్పష్టం చేశారు. హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ప్రతి చోట అన్ని వివరాలతో కూడిన సైన్ బోర్డులు పెట్టించాలని, అందరి ఫోన్ నంబర్ లు ఉండాలని తెలిపారు. ఈ కేంద్రాల్లోని వారికి ఆలయానికి సంబందించిన పూర్తి సమాచారం ఉండాలని ఆదేశించారు. జాతర విధుల్లో పాల్గొనే అన్ని శాఖల అధికారులు వారి సమగ్ర యాక్షన్ ప్లాన్ తో రావాలని తెలిపారు. ఆలయం లోని క్యూల వద్ద, పార్కింగ్ స్థలాల వద్ద తాగు నీటి, మజ్జిగ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. భక్తులకు అల్పాహారం ఉప్మా, పులిహోర, పెరుగు అన్నం, నీటి వసతి చక్కటి వాతావరణంలో కల్పించాలని సూచించారు.



## మెనూ కచ్చితంగా పాటించాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ

వేములవాడ, వాయిస్ టుడే న్యూస్ డిసెంబర్ 30 : రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యార్థుల కు మెనూ కచ్చితంగా పాటిస్తూ నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణం లోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయం (మానాల)లో ఇంచార్జి కలెక్టర్ మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు హాజరు రిజిస్టర్, స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు, విద్యార్థుల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాల ను పరిశీలిం చారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యాలయం లో విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండాలని, ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, విధుల్లో అలస త్వం ప్రదర్శించవద్దని సూచించారు.



## నేటి యువత అంబేద్కర్ దీక్షలు తీసుకోవాలి

### జన జాగృతి ఫోరం అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి

మహబూబ్ నగర్ జిల్లా డిసెంబర్ 30 (వాయిస్ టుడే) : జడ్చర్ల మండలం కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం కి పూలమాలవేసి ప్రతి భారత పౌరుడు అంబేద్కర్ ఆశయ సాధన కృషి చేయాలని జన జాగృతి ఫోరం అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి అన్నారు. అంబేద్కర్ ఆశయాలు రాజ్యాంగం పరిరక్షణ కోసం నేటి యువత అంబేద్కర్ దీక్ష తీసుకోవాలని దీక్షలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి రాజ్యాంగం వర్ధిల్లాలని నినాదాలు చేశారు ప్రతి పల్లెలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దీక్షలు తీసుకోవడానికి యువత ముందుకు రావాలి రాజ్యాంగం పట్ల ప్రతి పౌరుడు తప్పనిసరిగా చదవాలని అన్నారు 34 నాలుగవ రోజు జిల్లాల వారీగా మండలాల వారిగా అంబేద్కర్ దీక్షను ప్రతి గ్రామంలో ప్రారంభించాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో జడ్చర్ల మండలం నాయకులు, శాంతి కిరణ్, విజయ్ కుమార్, స్వామి, చెన్నయ్య, శేఖర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పిపిపి విధానంలో అదనంగా 100 వైద్య సీట్లు : యార్లగడ్డ

### సూపర్ సిక్స్ పథకాల అమలులో ముందడుగు

### అన్న క్యాంటీన్ ద్వారా నాలుగు కోట్ల మందికి భోజనం



గన్నవరం : రాష్ట్రవ్యాప్తంగా పిపిపి విధానంలో నిర్మించనున్న 10 మెడికల్ కళాశాలల్లో పేద విద్యార్థులకు అదనంగా 100 సీట్లు లభిస్తాయని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. నూతన సంవత్సరం రాక సందర్భంగా గత 18 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను మంగళవారం యార్లగడ్డ పత్రికా ప్రకటనలో విలేకరులకు తెలియచేసారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ వైద్య కళాశాల నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పిపిపి విధానాన్ని కేంద్ర ప్రభుత్వం సైతం సమర్ధించిందని, దేశరాజధాని ఢిల్లీలోనూ పిపిపి పద్ధతిలో వైద్య కళాశాల నిర్మిస్తున్నట్లు చెప్పారు. పిపిపి విధానంలో నిర్మించే వైద్య కళాశాలలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణ ఉంటుందని ఈ విషయంలో ఏ విధమైన అపోహలకు తావులేదని తేల్చి చెప్పారు. ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలను ఇప్పటికే తమ ప్రభుత్వం నెరవేర్చందని, మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం కింద 3.25కోట్ల ప్రయాణాల ద్వారా రూ.1,144కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు చొప్పున ఇప్పటివరకు దాదాపు రెండు కోట్ల సిలిండర్ల పంపిణీ చేశామని తద్వారా రూ. 2,684కోట్లు మహిళలకు ఆదా అయ్యిందన్నారు. 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా రూ. 10,090 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం కింద 46 లక్షల మంది రైతులకు రూ. 6,310 కోట్లు రైతులు ఖాతాలో జమ చేసినట్లు యార్లగడ్డ పేర్కొన్నారు. ఏడాది రికార్డు స్థాయిలో ధాన్యాన్ని సేకరించి 24 గంటల్లో రైతులు ఖాతాలో నగదును జమ చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం ద్వారా పొగాకు, మామిడి, కోకో, ఉల్లి పంటలకు 1,100 కోట్లు సాయంగా అందించినట్లు చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఏడాదికి రూ. 33 వేల కోట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారులను ఆదుకునేందుకు మత్స్యకార భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.20 వేలు చొప్పున 1.25 లక్షల మందికి రూ. 250 కోట్లు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే యార్లగడ్డ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2004 అన్నా క్యాంటీన్ ద్వారా ఇప్పటివరకు నాలుగు కోట్ల భోజనాలు నామమాత్రపు ధరకు అందించినట్లు చెప్పారు. వీటితోపాటు పాస్టర్లు, ఇమామ్ లు, పురోహితులు, లాయర్లు తదితర అన్ని వర్గాల వారికి ఆర్థికంగా చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నట్లు యార్లగడ్డ వివరించారు. పోలవరం నిర్మాణాన్ని వేగవంతం చేయడంతో పాటు రాజధాని అమరావతి లోనూ నిర్మాణ పనులు ఊపందుకున్న సంగతిని యార్లగడ్డ గుర్తు చేశారు. విశాఖపట్నం ను ఐటీ హబ్ గా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితో ఇక్కడ గూగుల్ డేటా సెంటర్ తో పాటు టిసిఎస్, కాగ్నిజెంట్ వంటి పేరొందిన ఐటీ సంస్థలు విశాఖపట్నంలో కార్యకలాపాలు సాగిస్తున్నట్లు వివరించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మంత్రి లోకేష్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు వివరించేందుకు తొలిసారిగా పేరెంట్ టీచర్ మీటింగ్ను ప్రవేశపెట్టినట్లు వివరించారు. రాష్ట్రానికి ఐటీ సంస్థలు రావడంలో మంత్రి లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గత ప్రభుత్వ పాలనలో అస్తవ్యస్తంగా మారిన పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నట్లు వెంకట్రావ్ పేర్కొన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో పూర్తిపారదర్శక సేవలందించేందుకు ఉప ముఖ్యమంత్రి తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నట్లు యార్లగడ్డ తెలిపారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు పిలుపునిచ్చారు.



## ప్రభుత్వ పాఠశాలలకు బల్లల పంపిణీ చేసిన నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 30: నవ భారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్, పాల్వంచ వారు సామాజిక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వ పాఠశాల విదర్థిని, విద్యార్థుల సౌకర్యర్థం డెస్క్ (బల్లలు) లను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ & జడ్పీ సీఈఓ, భద్రాద్రి కొత్తగూడెం బి. నాగాలక్ష్మి ముఖ్య అతిధిగా విచ్చేశారు. ముఖ్య అతిధి డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ బి నాగాలక్ష్మి మాట్లాడుతూ, వివిధ ప్రభుత్వ పాఠశాలకు నవ అధించిన సహకారల గురించి ప్రస్థావిస్తూ, కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు సైన్స్ ప్రయోగ శాలలు ప్రయోగ పరికరాలు అందించారు. అలాగే విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాటానికి నైపుణ్యం గల ఉపాధ్యయులను నియమించారు. అలాగే విద్యరులకు ఉచిత ట్యూషన్ ఏర్పాటు చేశారు. 39 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరుగుదోడ్లు లేక ఇబ్బంది పడుతుంటే వారికి వాష్రూమ్స్ హ్యాండ్వాష్ ఫెసిలిటీస్ కూడా ఇవ్వడం జరిగింది. ఇలా నవ విద్యార్థుల కోసం ఎన్నో మంచి కార్యక్రమలను చేపట్టడం చాలా గొప్ప విషయం అని అభినధించారు. అనంతరం నవ లిమిటెడ్ జనరల్ మేనేజర్ సి.ఎస్. ఆర్, ఎం. జి. ఎం ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలో నవ లిమిటెడ్ చేపట్టిన కార్యక్రమాల గురించి వివరిస్తూ ఇప్పటివరకు ఎన్నో ప్రభుత్వ పాటలకు 4500 ల బల్లలను అందించడం జరిగింది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్. ఇ. ఓ శ్రీరామ్మూర్తి, నవ భారత్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్. వి. కే.ప్రసాద్, నవ భారత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి. జ్యోతి, , రాజేశ్వరరావు, రాజేష్ పాల్గొన్నారు.



## రామకృష్ణపూర్‌లో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

రామకృష్ణపూర్, డిసెంబర్ 30 (వాయిస్ టుడే): రామకృష్ణపూర్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ అలివేలు మంగా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారు జామున వైకుంత ద్వారం గుండా స్వామివారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో నిలబడ్డారు. నందనం శ్రీనివాస్ ఆచార్యులు, ఆయులూరి హేమనాథ్ అయ్యప్పన్ రామాచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించగా, ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణలతో మార్మోగింది. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.



## మందమర్రిలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

### భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

మందమర్రి డిసెంబర్ 30 (వాయిస్ టుడే): ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మందమర్రి పట్టణం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. ధనుర్మాస శుద్ధ ఏకాదశి సందర్భంగా పట్టణంలోని ఆలయాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు గోవింద నామస్మరణలతో వైకుంఠ ద్వార దర్శనం కోసం భారీగా తరలివచ్చారు. మందమర్రిలోని ప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ఉత్తర ద్వార దర్శన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్, ఏసీపీ రవికుమార్, సింగరేణి జీఎం రాధాకృష్ణ, ఎమ్మార్వో సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ వైకుంఠ ద్వార దర్శనానికి మందమర్రితో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. దాదాపు రెండు కిలోమీటర్ల మేర భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండి స్వామివారి దర్శనం చేసుకున్నారు. భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీతో పాటు పోలీసు శాఖ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. అలాగే పాలచెట్టు పంచముఖి ఆలయం, హరిహర పుత్ర అయ్యప్ప ఆలయాల్లో కూడా ప్రత్యేక క్యూలైన్ల ద్వారా భక్తులకు దర్శన సౌకర్యం కల్పించారు. శ్రీవారి సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు తాగునీరు, టీ, ప్రసాదం అందజేశారు. వృద్ధులు, మహిళలకు ప్రత్యేక దర్శన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఏసీపీ రవికుమార్ ఆదేశాల మేరకు సీఐ శశిధర్ రెడ్డి పర్యవేక్షణలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయగా, మందమర్రి, కాసిపేట, రామకృష్ణాపూర్, దేవపూర్ ఎస్సైలు, సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది నిరంతరం పహారా కాశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా మందమర్రి పట్టణం మొత్తం వైకుంఠాన్ని తలపిస్తూ ఆధ్యాత్మిక శోభతో భక్తి వాతావరణంలో వెలిగింది.

వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం 31 డిసెంబరు 2025



## కోహెడ మండల యాదవ సంఘం అధ్యక్షులు పలుమారు సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

### ముఖ్యఅతిథిగా యాదవ హక్కుల పోరాటసమితి జిల్లా అధ్యక్షులు రాగులు వెంకటేష్ యాదవ్

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 30 : సిద్దిపేట జిల్లా కోహెడ మండల అన్ని గ్రామాలలో స్థానిక ఎన్నికల్లో ఎన్నికల్లో గెలుపొందిన యాదవ సర్పంచ్ లు ఉపసర్పంచులు వార్డ్ సభ్యులను ఈ రోజు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పలుమార్ సంతోష్ యాదవ్ మాట్లాడుతూ మండలంలో యాదవులు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అలాగే రాజకీయంలో కూడా అగ్రవర్సలో ఉండాలని యాదవులు అంటే పశు పాలకులే కాదు ప్రజలను పాలించే వారు కూడా అని అన్నారు వచ్చే ఎన్నికల్లో యాదవులు సత్తా చాటి విజయ డంకా మోగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు బండ వెంకటస్వామి యాదవ్ ముఖ్య సలహాదారు బినవేని లక్ష్మణ్ ఎల్లబోయిన ఎల్లయ్య యాదవ్ మండల గౌరవ పెద్దలు కడవ కనకయ్య యాదవ్,భీనవేని లక్ష్మణ్ యాదవ్ (మాజీ సర్పంచ్) యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## డ్రైవర్లకు అవగాహన కల్పించిన ట్రాఫిక్ పోలీసులు

**డ్రైవర్లూ మీరు కూడా యూనిఫాం లేని పోలీసులే...**

**ట్రాఫిక్ నిబంధనలు ఎవరు ఉల్లంగించినా కఠిన చర్యలు తప్పవు...**

**హుస్నాబాద్ ట్రాఫిక్ ఎస్ ఐ డి. శ్రీనివాస్**

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 30: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు ట్రాఫిక్ పోలీసులు మరియు సివిల్ పోలీస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. డ్రైవర్లూ మీరు కూడా యూనిఫాం లేని పోలీసులే అని హుస్నాబాద్ ట్రాఫిక్ ఎస్ఐ డి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రోజున హుస్నాబాద్ పోలీస్ స్టేషన్లో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై స్థానిక ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్సులు, వ్యాన్లు, కార్లు, ఆటోలు నడిపే డ్రైవర్లతో పాటు ద్విచక్ర వాహణ దారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ని బందనలు ఉల్లంగించే వారు ఎంతటివారైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. హుస్నాబాద్లో ఇక నుండి 24 గంటలు ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహించనున్నారని, డ్రైవర్లు సైతం 24గంటలు రోడ్లపైనే ఉంటారు కాబట్టి అనుమానస్పద స్థితిలో ఎవరు కనబడినా వారి వాహణాలలో ప్రయాణం చేసినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అంతే కాకుండా ప్రతీ డ్రైవర్ యూనిఫాం దరించాలని, రాంగ్ సైడ్ పార్కింగ్ చేయకూడదని, వాహణదారులు రాష్ డ్రైవింగ్ చేసినా, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. ఒక వేళ మైనర్లకు వాహణాలు ఇస్తే వాంచనీయ సంఘటన జరిగితే వాహణదారులతో పాటు వారి తల్లితండ్రులకు శిక్షపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది దూధ్యనాయక్, మొగిలినియక్, రాంప్రసాద్లో పాటు తదితరులు ఉన్నారు.

## శాంతినగర్ డబుల్ బెడ్రూమ్ ఇళ్ల దుస్థితిపై బీజేపీ తీవ్ర ఆందోళన




రాజన్న సిరిసిల్ల జిల్లా, డిసెంబర్ 30: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ బైపాస్ పరిధిలోని గల డబుల్ బెడ్ రూమ్స్ కోట్ల రూపాయల ప్రజా ధనం తో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ప్రస్తుతం శిథిలావస్థ కు చేరుకుని, పిచ్చిమొక్కల తో నిండిపోయి ఉండటం అత్యంత దుర దృష్టకరమని బిజెపి సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, సిరిసిల్ల పట్టణ శాఖ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఇళ్లను స్వయం గా పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజల కోసం నిర్మించిన ఇళ్లు ఇలా నిర్లక్ష్యానికి గురవడం ప్రజాధనానికి ఘోరమైన అవమానమని అన్నారు. ఖాళీగా ఉన్న ఇళ్ల లో ఎలక్ట్రికల్ వైర్లు, మోటార్లు, ఐరన్ సామాగ్రి దొంగలపాలవుతుండగా, ఈ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణ శివారులో అత్యంత ఖరీదైన స్థలంలో ఇట్టి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం జరిగినవి. అంత కు ముందు ఇదే స్థలంలో గౌరవ ఎస్సీ కులస్తుల కు కాలనీ నిర్మించి అది కూడా శిథిలావస్థ కు చేరగా వాటి స్థానంలో ఈ డబల్ బెడ్ రూమ్ ఇడ్లు నిర్మించారు.ఇప్పుడు ఇవి కూడా వాటిలాగే సితిలావస్థకు చేరే పరిస్థితి.

గతం లో ఈ ఇళ్లను మొదట గా గౌరవ ఎస్సీ కులస్తులకు కేటాయించిన తర్వాత మిగతా అర్హులకు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఇప్పటి వరకు ఆ ప్రక్రియ పూర్తి కాకపోవడం వల్లే ఈ సమస్య ఉత్పన్నమైందని ఆయన పేర్కొన్నారు. వెంటనే ఆ సమస్యను పరిష్కరించి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించాలని డిమాండ్ చేశారు.అప్పటి మంత్రి, ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్, అప్పుడు డబల్ బెడ్ రూమ్లు పంపిణీ చేయగా ఇంకా 900 మంది మిగిలిన వారు ఉన్నారు. అందు లో నుండి కొంతమంది కి పట్టాలు ఇచ్చారు. కనీసం వారికి స్థలం కూడా చూపించలేదని తీవ్ర విమర్శలు చేశారు. ప్రజా సమస్యల ను విస్మరించి కేవలం పార్టీ కార్యక్రమాలకే పరిమితమవడం బాధాకరమని మండి పడ్డారు.కిరాయిలు చెల్లించ లేక తీవ్ర ఇబ్బందులు పడు తున్న నిరుపేదలకు ఈ డబుల్ బెడ్రూమ్ ఇళ్ల ను వెంటనే పంపిణీ చేయాలని, లేని పక్షంలో ఇవి పూర్తి గా కూలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులు తక్షణమే చొరవ తీసుకొని సమస్య ను పరిష్కరించాలని,అర్హులైన నిరుపేదలకు ఇళ్లను వెంటనే కేటాయిం చాలని బీజేపీ సిరిసిల్ల పట్టణ శాఖ తరపున డిమాండ్ చేస్తున్నామని దుమాల శ్రీకాంత్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి కొండ నరేష్, మెరుగు శ్రీనివాస్, మోర రవి, నరసయ్య, దూడం సురేష్, గాని శ్రీనివాస్, కంబోజి శ్రీధర్, అంకారపు రాజు, వడ్నాల శేఖర్ బాబు, అభినవ్, కనుకయ్య, దేవరాజు, కొంపెల్లి విజయ్ కుమార్, స్థానిక జిల్లా నాయకులు, స్థానిక నాయకులు, స్థానికులు, పాల్గొన్నారు

# బాలల సంరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

**బాల కార్మిక వ్యవస్థపై జీరో టాలరెన్స్ విధానం అమలు**

**చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చెపిస్తే క్రిమినల్ కేసులు తప్పవు**

**బాలకార్మికులు కనిపిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ వారికి సమాచారం అందించండి.**

**జిల్లా ఎస్పీ కలసి సమావేశం నిర్వహించిన ఎస్సిపిసిఆర్ సభ్యురాలు మద్రిపెల్లి చందన**



రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే న్యూస్) డిసెంబర్ 30: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తో కలసి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం పై వివిధ శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మద్రిపెల్లి చందన. జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మద్రిపెల్లి చందన అన్నారు. ఈ సందర్భంగా చందన మాట్లాడుతూ... చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చేయించడం, పనులలో పెట్టుకోవడం నేరమని, అలా చేస్తే సంబంధిత యజమానులపై క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరిం చారు. బాల కార్మిక వ్యవస్థపై ప్రభుత్వం జీరో టాలరెన్స్ విధానంను కఠినంగా అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా సమీప పోలీస్ స్టేషన్ కు సమాచా రం అందించాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతోనే బాలల రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. అదే విధంగా రానున్న రోజుల్లో మళ్లీ ఈ పిల్లలు బాల కార్మికులుగా మారకుండా వారికి పునరావాస కార్యక్రమాలు చేపట్టే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాల్సిన బాధ్యత వివిధ శాఖల అధికారులపై వుందని, బాల కార్మిక రహిత సమాజమే మనందరి లక్ష్యంగా పనిచేయాలని తెలియజేసారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... .బాలల హక్కుల పరిరక్షణకు జిల్లా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని, బాల కార్మికులపై ఫిర్యాదులు అందిన వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని తెలి పారు. జనవరి 1 వతేది నుండి 31వ తేదీ వరకు జరిగే ఆపరేషన్ స్మైల్ కార్యక్ర మానికి అదనపు ఎస్పీ చంద్రయ్య ఆధ్వర్యంలో జిల్లాలో సిరిసిల్ల, వేముల వాడ డివిజన్ లలో ఎస్.ఐ స్థాయి అధికారి వివిధ శాఖల అధికారుల తో రెండు టీమ్ లు ఏర్పాటు చేసి జిల్లాలో పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న పలు పరిశ్రమలు, హోటల్స్, వ్యాపార సముదాయాలు, గోదాములు, మెకానిక్ షాపులు, హోటల్స్, ఇటుక బట్టిలు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగు తుందన్నారు. స్కూల్స్ కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి తిరిగి వారిని పాఠశాలకు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇచ్చేలా చర్యలు తీసుకుం టామన్నారు.



## మందమర్రిలో 13వ స్ట్రక్చర్‌పై జి.ఎం - ఏఐటీయూసీ సమీక్షా సమావేశం

మందమర్రి, డిసెంబర్ 30 (వాయిస్ టుడే) : సింగరేణి కార్మికుల పలు సమస్యలపై మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అధ్యక్షతన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీతో 13వ స్ట్రక్చర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం జరిగింది.

ఈ సమావేశంలో ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్‌తో పాటు సంఘ నాయకులు పాల్గొని కార్మికుల సమస్యలను జి.ఎం దృష్టికి తీసుకువచ్చారు. గత సమావేశంలో ప్రస్తావించిన అంశాలపై ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జి.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మిక సంఘాల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి కూడా సంస్థ అధిక ప్రాధాన్యం ఇస్తుందని స్పష్టం చేశారు. గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన సమస్యలను పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కార్మికులు, సంఘాలు చూపిన సహకారాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సహకరించాలని కోరారు.

ఈ సమావేశంలో ఎస్.ఓ టు జి.ఎం జి.ఎల్ ప్రసాద్, డీజీఎం పర్సనల్ అశోక్, డీజీఎం ఐఈడీ కిరణ్ కుమార్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి, ఏరియా స్టోర్స్ డీజీఎం ఈ అండ్ ఎం సురేష్, సివిల్ ఎస్.ఇ రాము, రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ డివైసీఎంఓ ఎం. మధు కుమార్, కే.కే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, గ్రూప్ ఏజెంట్ రాంబాబు, కే.కే డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, డివై పిఎం సందీప్ తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. అలాగే ఏఐటీయూసీ మందమర్రి వైస్ ప్రెసిడెంట్ సుదర్శనం, సీనియర్ నాయకులు కంది శ్రీనివాస్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి. రమణ, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీతో పాటు ఏఐటీయూసీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

**ఘనంగా ఏర్పాట్లు నిర్వహించిన ఆలయ కమిటీ చైర్మన్ చొల్లేటి శంకరయ్య**

**భజనలు చేసి భక్త పారవశ్యం నింపిన భజన మండలి**



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 30 : హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ చోళ్ళేటి. శంకరయ్య ఆలయ కార్యనిర్వహణ అధికారి బూట్ల కవిత ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వారా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లుపూర్తి చేశారు.చల్లని పందిళ్లు త్రాగునీటి సౌకర్యం కల్పించారు. ప్రత్యేకంగా భక్తులకు వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనం కల్పించారు.పోలీస్ శాఖ వారిచే ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రత ఏర్పాటు చేయించారు అంతేకాకుండా భక్తుల కోసం భజన మండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపించి భక్తులను భక్తి పారవశ్యంలో ఆనందంపజేశారు అంతేకాకుండా ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం ఉత్సవాలకు వచ్చి విచ్చేసిన భక్తులకు మరియు సహకరించిన ఆలయ సిబ్బంది ఆలయ డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సుందరగిరి సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ఆలయ కమిటీ మెంబర్ దుబ్బాల శీనుగ్రామ పెద్దలు భక్తులు పెద్ద ఎత్తున అధికారులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుల, బంధుమిత్రుల సమక్షంలో నూతన సంవత్సరానికి ప్రశాంత వాతావరణంలో స్వాగతం పలుకుదాం

**- జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు**



కృష్ణా - గన్నవరం - మచిలీపట్నం: జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, 2026 వ సంవత్సరంలో ప్రజలందరూ క్షేమంగా, సురక్షితంగా, సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ ఆకాంక్షించారు. ప్రజలందరూ బాధ్యతాయుతంగా బంధుమిత్రులతో ఆనందంగా వేడుకలు జరుపుకోవాలని, ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో నూతన విజయాలు, సంతోషాలు నింపాలని కోరారు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా సూచనలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ.. 2026 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా, నిబంధనలకు లోబడే వేడుకలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ వి .విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్., సూచించారు. నూతన సంవత్సర వేడుకలలో పాల్గొనేవారు పోలీసు వారి యొక్క నియమ నిబంధనలు పాటిస్తూ కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు.

బహిరంగ ప్రదేశాలలో కేకులు కట్ చేయడం, అశ్లీల నృత్యాలు చేయడం, బహిరంగంగా పార్టీలు నిర్వహించడం, అనుచితమైన లేదా చట్టవిరుద్ధమైన కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బహిరంగ ప్రదేశాల్లో గుమిగూడటం, పెద్ద పెద్ద లౌడ్ స్పీకర్లు/డీజేలు వాడరాదు. హాస్పిటల్స్, వృద్ధాశ్రయాలు వంటి సున్నితమైన ప్రాంతాల్లో అధిక శబ్దంతో ప్రజా శాంతి భంగం చేయకుండా ఉండాలి. అంతేకాకుండా వేడుకల పేరుతో మందు గుండు సామాగ్రిని కాల్చడం ప్రదర్శించడం చేస్తే చర్యలు తప్పన్నారు

ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసి ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రేసింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు

మద్యం మత్తులో డ్రైవింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి కార్యకలాపాలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వారిపై, వారికి వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రుల పైన, వాహనా యజమానుల పైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

నూతన సంవత్సరం సంబరాల సందర్భంలో డ్రంక్ %డ% డ్రైవ్ తనిఖీలు చేపట్టబడతాయని, అధిక మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని తెలియజేశారు.

డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం నుండి జిల్లా మొత్తంలో పోలీసు పికెట్స్, గస్తీ బృందాలను ఏర్పాటు చేశారు.అన్ని ముఖ్య కూడళ్లలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాలు లేదా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు

నూతన సంవత్సర వేడుకలను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, వేడుకల పేరుతో నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం తప్పదని,జిల్లా ప్రజలందరూ స్థానిక పోలీసులకు సహకరించి, నూతన సంవత్సర వేడుకలను బాధ్యతాయుతంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు.



## రాబర్ట్ ప్రసన్నలకు ఘన సన్మానం

మాడ్గులపల్లి, డిసెంబర్ 30(వాయిస్ టుడే) మండలంలోని కుక్కడం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన ఊర ప్రసన్న రాబర్ట్ లకు గజలాపురం బి ఆర్ ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ ఉప సర్పంచ్ పొలగాని కృష్ణయ్య బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రొండి శేఖర్ వార్డ్ సభ్యులు మద్దిరాల శేఖర్ రెడ్డి,సైదులు, గణేష్, మురళి, కుక్కముడి మహేష్, కుక్కముడి వెంకటయ్య పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్ ఎస్సైగా భూమేష్ బాధ్యతలు



రామకృష్ణాపూర్, డిసెంబర్ 30 (వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా ఎల్. భూమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.గత రెండేళ్లుగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన జి. రాజశేఖర్ ని బదిలీ చేయగా, ఆయన స్థానంలో ఎల్. భూమేష్ ను నూతన ఎస్సైగా నియమించారు. ఈ మేరకు ఎస్సై భూమేష్ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, పట్టణ ప్రజల శ్రేయస్సు కోసం పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారని తెలిపారు.